


# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## 18న జెడ్పీలో సాధారణ సర్వసభ్య సమావేశం



**నెల్లూరు కలెక్టరేట్, జులై 8, ప్రభాతవార్త** జూలై 18 తేదీ న జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటలకు నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నూతన జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించుటకు ఏర్పాటు ఛేసారని జెడ్పీ సీఈవో మోహన్ రావు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా విద్యాశాఖ, విద్యుత్ శాఖ, తదితర, శాఖలతో నిర్వహిస్తున్నట్టు సి ఈ ఓ మోహన్ రావు తెలిపారు.

## ప్రసన్నను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలి

- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి - ప్రసన్న వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు



**నెల్లూరు క్రైమ్, జూలై 8, ప్రభాతవార్త :** రాజకీయంగా తనను ఎదుర్కోలేక మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి తనను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు సంబంధించి జిల్లా అడిషనల్ ఎస్ పి సి హెచ్ సౌజన్యకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాను ప్రసన్నకుమార్ రెడ్డి హయాంలో జరిగిన గ్రావెల్ దోపిడి, అవినీతి అక్రమాల గురించి మాట్లాడుతుంటే మహిళ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా సభ్య సమాజం తలదించుకునేలా నోరు పారేసుకున్న ప్రసన్నను మహిళా సమాజం క్షమించదన్నారు. ఆయన చేసిన అవినీతి అక్రమాలు ఇక చెల్లవంటూ కోవూరు ప్రజానీకం ఛీ కొట్టి శాశ్వతంగా ప్రజా జీవితం నుంచి వెలివేశారని గుర్తు చేశారు. సంస్కార రహితంగా మాట్లాడే ప్రసన్న పై చట్టపరంగా ఎదుర్కొంటానన్నారు. ప్రజలు కూడా ఇటువంటి వ్యక్తులను ప్రజా జీవితంలో నుండి బహిష్కరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, బుచ్చి మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు పనబాక భూ లక్ష్మి ,నెల్లూరు మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, వేగూరు సర్పంచ్ కరేటి అమరావతి తదితరులు వున్నారు.

## ప్రశాంతిరెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న నీచమైన వ్యాఖ్యలు చేశారు - మంత్రి నారాయణ



**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త –వైద్యం** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలను మంత్రి నారాయణ తీవ్రంగా ఖండించారు. మహిళ అని కూడా చూడకుండా సంస్కార రహితంగా మాట్లాడటం దారుణమన్నారు. మహిళలపై నోరు పారేసుకోవడం వైసీపీ నేతలకు కొత్తేమి కాదని గతంలో ఆ పార్టీ అధినేత సొంత చెల్లెలిపైనే దుర్భాషలాడిన ఉదంతాన్ని ఈ సందర్భంగా నారాయణ గుర్తు చేశారు. పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలిసేందుకు వెళ్లారని షర్మిలపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేతలకు సభ్యతా సంస్కారాలు లేవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధినేత బాటలోనే మిగిలిన నేతలూ నడుస్తున్నారన్నారు. మహిళల పట్ల వైసీపీ నేతలకి ఎలాంటి అభిప్రాయం ఉందో మరోసారి బయటపడిందన్నారు. మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడే వైసీపీ నేతలను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలని మంత్రి నారాయణ అన్నారు.

## వైసీపీ నాయకులకు మహిళలంటేనే ద్వేషం

- మహిళల జోలికి వచ్చినా, ఆడ వారిపై అవాకులు చెవాకులు పేలినా ఊరుకోము
- ఇది జగన్ గారి జంగిల్ రాజ్ కాదు, మహిళలకు అండగా నిలిచే ప్రజా ప్రభుత్వం
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఖండించిన మంత్రి నారా లోకేష్



**కోవూరు జూలై 8 ప్రభాతవార్త :** తల్లి, చెల్లిని తరిమేసిన అధినేత జగన్‌రెడ్డి గారిని వైసీపీ నేతలు ఆదర్శంగా తీసుకున్నట్టున్నారన్నారు మంత్రి నారా లోకేష్. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై ప్రసన్న వ్యక్తి గత దూషణలు చేయడం బాధకరమన్నారు. పెద్ద పెద్ద చదువులు చదివితే సరిపోదు.. కనీస ఇంగితజ్ఞానం ఉండాలని ప్రజన్నకు ఆయన హితవు పలికారు. మహిళల జోలికి వచ్చినా, ఆడ వారిపై అవాకులు చెవాకులు పేలినా ఊరుకునేందుకు ఇది జగన్ జంగిల్ రాజ్ కాదు.. మహిలలకు అండగా నిలిచే ప్రజా ప్రభుత్వమన్నారు. ప్రసన్న లాంటి సంస్కారహీనుల వ్యాఖ్యలు ప్రజా స్వామ్య వాదులందరూ ఖండించాలన్నారు మంత్రి నారా లోకేష్.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలు

### సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయి : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



**కోవూరు జూలై 8 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే ప్రశాంతమ్మపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న చేసిన అనుచిత వ్యాఖ్యలు బాధాకరమన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఆయన సంఘీభావం ప్రకటిస్తూ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాజకీయాలను రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప వ్యక్తిగత దూషణలు తగదన్నారు. మహిళా ఎమ్మెల్యేను ఉద్దేవించి ప్రసన్న మాట్లాడిన మాటలు సంస్కార రహితంగా ఉన్నాయన్నారు. సీనియర్ రాజకీయ నాయకుడైన ప్రసన్న దిగజారుడు వ్యాఖ్యలు ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. సభ్యతా సంస్కారాలు లేని ప్రసన్న లాంటి నాయకులను రాజకీయాల నుంచి బహిష్కరించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యేని పరామర్శించిన రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి



**నెల్లూరు,జులై 8 ప్రభతవార్త–విద్య :** మంగళవారం నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని వేమిరెడ్డి నివాసంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని రాష్ట్ర టిడ్కో చైర్మన్,జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ జనసేన జిల్లా నేతలతో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. మతిస్దిమితం సరిగ్గాలేని వారు మాట్లాడిన మాటలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని ప్రశాంతిరెడ్డికి నేతలు ధైర్యం చెప్పారు. ఈ సందర్బంగా వేములపాటి మాట్లాడుతు ఎమ్మెల్యే వేమిరెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. అలాగే వైకాపా నాయకుడు ప్రసన్న కుమార్‌రెడ్డి మాట్లాడిన మాటలను రాష్ట్రంలోని మహిళలు అందరూ ముక్త కంఠంతో ఖండిస్తున్నారని తెలిపారు. ఇటువంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినందుకూ వైకాపా గత ఎన్నికల్లో ప్రజాగ్రహానికి గురి అయిందని, ఇప్పటికైనా వైకాపా నేతలు నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిని పరామర్శించిన వారిలో జనసేన పార్టీ కోర్‌కమిటి సభ్యులు నూనెమల్లిఖార్జునయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,జమీర్ ,మహిళా నేతలుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతమ్మ పై అనుచిత వాఖ్యలు ఖండించిన టిడిపి, జనసేన నేతలు



**కోవూరు జూలై 8 ప్రభాతవార్త :** కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారిపై వైసిపి నేత ప్రసన్న వ్యాఖ్యలను టిడిపి, జనసేన నేతలు ఖండించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నుడా ఛైర్మెన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి టిడిపి మహిళా నాయకులు పనబాక భూలక్ష్మి, కప్పిర రేవతి తదితరులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారిని కలిసి తమ సంఘీభావం తెలియచేసారు. అనంతరం జనసేన నెల్లూరు సిటీ ఇంచార్జ్ దుగ్గిశెట్టి సుజయ్ బాబు, సర్వేపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ సురేష్, సివిల్ సప్లై స్టేట్ డైరెక్టర్ ఈశ్వరి, జనసేన రాష్ట కార్యదర్శి ఆకేపాటి సుభాషిణి, దాసరి ప్రియా సోజన్య, షేక్ ఆలియా, సిటీ కార్యదర్శి శ్రీనివాసరావు, సిటీ అధ్యక్షురాలు కోలా విజయలక్ష్మి, తదితరులు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారిని కలిసి తమ సంఘీభావం తెలియచేసారు

## కోవూరులో కదం తొక్కిన మహిళలు : ప్రసన్నను అరెస్టు చేయాలని డిమాండ్




**కోవూరు జూలై 8 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కోవూరు నియోజకవర్గ మహిళాలోకం భగ్గుమంది. ఈ మేరకు మంగళవారం ఉదయం స్థానిక ఆంజనేయ స్వామి గుడి ప్రాంతంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి వేలాదిగా మహిళలు ఆ ప్రాంతానికి చేరుకున్నారు. అక్కడి నుంచి స్థానిక తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ కార్యక్రమం చేపట్టడమే కాకుండా ప్లకార్డులు పట్టుకుని ప్రసన్నకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం తప్ప నీచ రాజకీయాలు తెలియవన్నారు. కోవూరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని.. మాజీ ఎమ్మెల్యే ప్రసన్న పత్రికల్లో రాయలేని భాషను మాట్లాడడం నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో తమవంతుగా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న వేమిరెడ్డి దంపతులకు ఇటువంటి చౌకబారు విమర్శలు చేయడం మాజీ ఎమ్మెల్యేకు తగదన్నారు. ఇటువంటి వ్యాఖ్యలు మరలా చేస్తే పరిస్థితి తీవ్రంగా ఉంటుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రసన్నకుమార్‌రెడ్డిపై వెంటనే చర్యలు తీసుకోవడమే కాకుండా ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. క్షమాపణ చెప్పకపోతే మహిళల చేతుల్లో మాజీ ఎమ్మెల్యేకు తగిన గుణపాఠం చెబుతామని వారు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ప్రసన్నకుమార్‌రెడ్డి గురించి జిల్లాలోనే కాదు.. రాష్ట్రంలో కూడా అతని గురించి ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. అటువంటి వ్యక్తి ఇటువంటి మాటలు మాట్లాడడం సరైనది కాదని, ఇప్పటికే కోవూరు నియోజకవర్గ ప్రజలు అతనిని భారీ మెజార్టీతో ఓడించినా నేటికీ బుద్ధి రాలేదన్నారు. ఈర్యాలీలో కోవూరు నియోజకవర్గ పరిధిలోని టీడీపీ నేతలు జెట్టి రాజగోపాల్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పూండ్ల అచ్యుత్ రెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, ఇంతా మల్లారెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, నేతలు బాల రవి, సుధాకర్, వెంకట్, అమరేంద్రరెడ్డి, వీరేంద్రనాయుడు, హరి, వెంకటరమణమ్మ, వనమ్మ, రాఖీ, శ్రీనివాసులు నాయుడు, సీహెచ్ పెంచలయ్య, నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి, పెద్ద ఎత్తున మహిళా నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటిపై దాడికి టీడీపీకి ఎటువంటి సంబంధం లేదు

- బాధించిన వీపీఆర్ దంపతల అభిమానులు ఏమైనా చేశారేమో తెలియదు
- కార్యకర్తలను అదుపు చేయగలము గాని అభిమానులను అదుపు చేయలేం
- రాజకీయాల్లో అవినీతి ఆరోపణల విమర్శలు చేయకుండా ఎవరైనా ఉన్నారా..?
- అవినీతి ఆరోపణలు చేశారని చెల్లెలిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తారా..?
- ప్రసన్న కుమార్‌రెడ్డి పనులను చూసి ఆయన తండ్రి కూడా సిగ్గుపడుతుంటారు
- ప్రసన్న మాట్లాడిన వీడియోను వైసీపీ నేతలు తమ భార్యలకు, బిడ్డలకు చూపండి
- వారే మిమ్మల్ని చెప్పుతో కొడతారు
- రాయలసీమలో ఇదే జరిగి ఉంటే నరికేసి ఉండేవారు
- మహిళను విమర్శించాడని, కార్యకర్తను జైలుకు పంపిన ఘనత టీడీపీది
- షేక్ అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు




**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త–వైద్యం** నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు, భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, ఏపీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటి చైర్మన్ శివ ప్రసాద్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నెల్లూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, మాజీ ఎంపీపీ రవీంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ప్రశాంతిరెడ్డి ప్రసన్నకుమాం రెడ్డిని పర్సంటేజీలో పీహెచ్‌డీ చేశారని విమర్శించారని భారతదేశంలో రాజకీయాల్లో అవినీతి ఆరోపణ రాని నాయకులు ఎవరైనా ఉన్నారా అని ప్రశ్నించారు..? రాజకీయాల్లో అవినీతి ఆరోపణల విమర్శలు చేయకుండా ఎవరైనా ఉన్నారా... అని ప్రశ్నించారు. నిన్నటి రోజు రాజకీయాల్లో ఒక బ్లాక్ డే అని రాజకీయ చరిత్రలో లేని విధంగా ఒక మహిళ గురించి ఇంత అసభ్యకరంగా మాట్లాడిన ఏకైక వ్యక్తి ప్రసన్న కుమార్‌రెడ్డి అని అన్నారు. నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసే పనులను చూసి పైన నుంచి ఆయన తండ్రి శ్రీనివాసులురెడ్డి చూసి సిగ్గుపడుతుంటారని అన్నారు. ప్రశాంతిరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి చెల్లెలు అవుతుందని చెల్లెలు బంధం ఉన్న మహిళపై ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు అన్నారు. వీపీఆర్ దాంపత్య జీవితం గురించి మాట్లాడుతున్నారని, వారి దాంపత్య జీవితానికి రాజీకయాలకి ఏమైనా సంబంధం ఉందా అని ప్రశ్నించారు. వేమిరెడ్డికి ఆయన భార్య ద్వారా ప్రాణహాని ఉందని అనుచిత వ్యాఖ్యలు చేశారని ప్రసన్న కుమార్‌రెడ్డి పరామర్శకు వచ్చిన వైసీపీ నేతలు ఆ వీడియోను తమ భార్యలకు తల్లులకు బిడ్డలకు చూపాలని, ఆ వీడియో చూస్తే వారే చెప్పుకో కొడతారని అన్నారు. తల్లులు బిడ్డలు చెల్లెళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారైనా సహించబోరని అన్నారు. రాజకీయాల్లో అభియోగాలు రావడం సహజమేనని దానికోసం ఒక ఆడ బిడ్డను అనుచిత వ్యాఖ్యలతో ఇంతలా చిత్రవధ చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడికి టిడిపికి ఎటువంటి సంబంధం లేదని అన్నారు. నిజంగా టిడిపి నుంచి ఏదైనా చేసుంటే పరిస్థితి ఇంకోలా ఉండేదని అన్నారు. వీపీఆర్ దంపతుల వల్ల లబ్ధి పొందిన వారు అనేక మంది ఉన్నారని, చీమకు కూడా హానీ కలిగించని వారు వేమిరెడ్డి దంపతులని అన్నారు. మహిళలను కించపరిచినందుకు టీడీపీ కార్యకర్తలను సైతం అరెస్టు చేయించి జైలుకు పంపించిన ఘనత టిడిపి అని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఉన్నామని రాజకీయ విమర్శలతో సభ్యతా సంస్కారాలు లేకుండా విమర్శించకూడని అన్నారు. నిస్సిగ్గుగా దారుణంగా ఒక మహిళా శాసనసభ్యురాల పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అదే రాయమలసీమలో ఇలానే గనుక చేసి ఉంటే నరికేసి ఉండేవారని అన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి వ్యాఖ్యలతో భావించిన వీపీఆర్ అభిమానులు ఏమైనా చేసి ఉండొచ్చేమోనని తెలుగుదేశం పార్టీకి దీనికి ఎటువంటి సంబంధం లేదని అన్నారు.

## రొట్టెల పండగకు మూడో రోజు భక్తజన ప్రభంజనం

- ఎండలోనూ తగ్గని భక్తుల రద్దీ - సుమారు 4 లక్షల మందికి పైగా విచ్చేసిన భక్తులు
- ఉద్యోగం, వివాహం, సంతానం రొట్టెలకు డిమాండ్ - పటిష్ట ఏర్పాట్లతో భక్తుల సంతృప్తి





**నెల్లూరు కలెక్టరేట్, జూలై 8, ప్రభాతవార్త** నెల్లూరు బారాషహీద్ దర్గాలో రొట్టెల పండుగకు మూడో రోజు భక్తులు పోటెత్తారు. మంగళవారం సుమారు నాలుగులక్షల మందికి పైగా భక్తులు దర్గాను దర్శించుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఎండ బాగా వున్నప్పటికీ భక్తుల రద్దీ కొనసాగింది. ఇప్పటివరకు 10 లక్షలకు పైగా భక్తులు రొట్టెల పండుగకు విచ్చేసినట్లు అధికారులు అంచనా వేశారు. దేశం నలుమూలల నుంచి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, మున్సిపల్ కమిషనర్ నందన్ ఎప్పటికప్పుడు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అన్ని చర్యలు చేపట్టడంతో భక్తులందరూ సజావుగా దర్గాను దర్శించుకుని, రొట్టెలు మార్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు. కోర్కెలు తీరిన వారు రొట్టెలను వదలడం. కోర్కెలతో వచ్చిన వారు ఆ రొట్టెలను స్వీకరించడం వంటి దృశ్యాలతో స్వర్ణాల చెరువు ఘాట్ పరిసర ప్రాంతాలు సరికొత్త శోభను సంతరించుకున్నాయి. ఉద్యోగం వివాహం సంతాన రొట్టెల కు డిమాండ్ పెరిగింది. జిల్లా యంత్రాంగం పటిష్టంగా చేపట్టిన ఏర్పాట్ల పట్ల సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**పోలీసు కంట్రోల్ రూం సేవలు భేష్** దర్గా ప్రాంగణంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, క్యూలైన్లు సజావుగా సాగేలా, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. పోలీస్ కంట్రోల్ రూం 24 గంటలూ అనౌన్స్మెంట్ చేస్తూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. తప్పిపోయిన చిన్నారులను, వృద్ధులను వెంటనే సంబంధికులకు అప్పగిస్తున్నారు. భక్తులు పోగొట్టుకున్న పర్సులను అందిస్తున్నారు. ఈ మూడు రోజుల్లో సుమారు 100 మందికి పైగా తప్పిపోయిన వారిని గుర్తించి వారి సంబంధికులను అప్పగించారు. దీంతో పోలీసు కంట్రోల్ రూం సేవలను అందరూ శభాష్ అని మెచ్చుకుంటున్నారు.

**పారిశుద్ధ్య సిబ్బంది సేవలు భేష్** దర్గా పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు చెత్తా చెదరాన్ని తొలగిస్తూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. దర్గా ప్రాంగణాన్ని ఏడు జోన్లుగా విభజించి పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం చేపడుతున్నారు. మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు సెప్టిక్ ట్యాంక్ వాహనాల ద్వారా శుభ్రపరుస్తున్నారు. దీంతో దర్గా పరిసరాలు పరిశుభ్రతతో కళకళలాడుతున్నాయి. మున్సిపల్ కమిషనర్ నందన్, హెల్త్ ఆఫీసర్ చైతన్య ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు.

**వైద్య శిబిరాలను** వినియోగించుకుంటున్న భక్తులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలు భక్తులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. ప్రత్యేక వైద్యులను, సిబ్బందిని బ్యాచ్ ల వారీగా నియమించి 24 గంటలూ భక్తులకు వైద్య సేవలందిస్తున్నారు. మెరుగైన వైద్యం కోసం భక్తులను అంబులెన్స్‌ల ద్వారా ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తున్నారు. మూడురోజుల్లో సుమారు 3000 మంది పైగా భక్తులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుజాత తెలిపారు.

**అప్రమత్తంగా అగ్నిమాపక శాఖ** స్వర్ణాల చెరువులో ఏ చిన్న ప్రమాదం జరగకుండా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అన్ని జాగ్రత్త చర్యలు చేపట్టారు. 24 గంటలూ అప్రమత్తంగా బోట్లు, రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచారు. దర్గా ఆవరణలో అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచారు.

**భక్తులందరికీ అన్నదానం** రొట్టెల పండుగకు విచ్చేస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉచిత అన్నదానాన్ని దర్గా కమిటీ, వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో అన్నదాన కేంద్రాలను ఏర్పాటు చేసి భక్తులకు అందిస్తున్నారు. తొలిరోజు సుమారు 40 వేలకు మందికి పైగా భక్తులకు అన్నదానం చేయగా, రెండోరోజు 40 వేలమందికి, మూడో రోజు 50 వేలమందికి పైగా భక్తులకు అన్నదానం చేసినట్లు అధికారులు తెలిపారు.

## నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదుచేయాలి...వంటేరు డిమాండ్



**కావలిరూరల్, జులై 8, ప్రభాతవార్త :** కోవూరు మాజి ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేల వున్నాయని కావలి మాజి శాసనసభ్యులు వంటేరు వేణు గోపాలరెడ్డి తెలియజేశాడు. ఈసందర్బంగ మంగళవారం వంటేరు మాట్లాడారు. ఒక మహిళా శాసనసభ్యురాలైన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వ్యక్తిగత హననం చేయడం కించపరిచే మాట్లాడడం సిగ్గు చేటని అన్నారు. మన ఇంట్లో ఆడవాళ్ళు వున్నారుకదా వారిపైకూడ ఇలాంటి భాష మాట్లాడితె మీరు సహిస్తార అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు ఎన్నికల్లో చిత్తు,చిత్తుగ ఓడించిన వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ నేతలకు సిగ్గురాలేదని మండిపడ్డారు. ప్రసన్నకుమార్‌రెడ్డికి కోవూరు ప్రజలు బుద్ధిచెప్పిన ఇంకా సిగ్గురాలేదని మహిళలపై దిగజారిన మాటలు విన్న ప్రజలు అసహ్యహించుకుంటున్నారని అన్నారు. ప్రసన్నకుమార్‌రెడ్డి లాంటి నేతలను రాజకీయాలనుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జిల్లాలో విపిఆర్ ట్రస్ట్ తరఫున విద్య,మినరల్ వాటర్‌ప్లాంట్లు జిల్లా వ్యాప్తంగ ఏర్పాటుచేసి ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తు పేదప్రజలకు అండగ వున్నారన్నారు. అలాంటి దంపతులపై ప్రసన్న వ్యాఖ్యలు దురదృష్ట కరమని తెలిపారు. రాష్ట్రంలో నల్లపురెడ్ల కుటుంబానికి ఒక విలువ వున్నదని ఆవిలువలను ప్రసన్నకుమార్‌రెడ్డి దిగజార్చి మంటకలిపారని ఎద్దేవచేశారు. ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి మాట్లాడిన బాషలో అభ్యంతరాలు ఏమున్నాయో చెప్పాలన్నారు. ప్యాకేజి ప్రసన్న అనడం తప్పయితే వైఎస్ఆర్ కాంగ్రేస్‌పార్టి నేతలు డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్‌ను ప్యాకేజి స్టార్ అనడం అది తప్పుగ అనిపించలేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలువైసిపి నేతలకు బుద్దిచెప్పిన ఏమీ చేయలేక మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వ్యక్తిగత హననం చేయడం పరిపాటయ్యిందన్నారు. గతంలో నారా భువనేశ్వరిపైన మొన్న వైఎస్ జగన్ స్వతచెల్లెలుపైన కూడా నోరు పారేసుకోవడం సోషల్‌మీడియాలో పోష్టింగులు పెట్టడం నీచ రాజకీయాలకు వడికడుతున్నారన్నారు. ఇటువంటి నేతలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రసన్నపై చట్టపర చర్యలు తీసుకుంటాం : మంత్రి అచ్చెన్నాయుడు



**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త – వైద్యం** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత ప్రసన్న చేసిన అభ్యంతకరత వ్యాఖ్యలను మంత్రి అచ్చెన్నాయుడు ఖండించారు. ఎక్స్‌వేదికగా ఆయన స్పందిస్తూ ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి వ్యక్తిగత జీవితాన్ని కించపరుస్తూ మాట్లాడటం హేయమైన చర్యగా అభివర్ణించారు. వైసీపీ నేతల బూతులు, తిట్ల కారణంగానే 2004 ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితమయ్యారన్నారు. మహిళలను కించపరచడం వైసీపీ సంస్కృతిలో భాగమేనన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయటంలో వైసీపీ అధినేత జగన్‌రెడ్డిని ఆ పార్టీ నేతలు ఆదర్శంగా తీసుకున్నారన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని గౌరవ మర్యాదలకు భంగం కలిగించేలా మాట్లాడిన ప్రసన్నపై ప్రభుత్వం చట్టపర చర్యలు తీసుకుంటుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు



**సైదాపురం, జులై 8, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన సైదాపురంలోని బస్టాండ్ ప్రాంతంలో మండల పార్టీ అధ్యక్షులు మన్నారపు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలు పార్టీ శ్రేణులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా బస్టాండ్ ప్రాంతంలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొలిగర్ల శివకుమార్ యాదవ్, నాయకులు అభిరాజు, యోగిరాజు, మోహన్‌రావు, రామ్‌గోపాల్‌రెడ్డి, శివకుమార్, గుంటమడగు శ్రీనివాసులురాజు, ఓబుల్‌నాయుడు, మల్లారపు పెంచలయ్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## దివంగత నేత వైఎస్సార్ 76వ జయంతి వేడుక



**దగదర్తి, జులై 8, ప్రభాతవార్త :** దగదర్తి మండలంలో మహానేత వైఎస్సార్ 76వ జయంతి వేడుకలు కావలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీరామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు దగదర్తి మండల వైసీపీ అధ్యక్షులు వెలినేని మహేష్ నాయుడు ఆధ్వర్యంలో తురిమెర్ల గ్రామ నాయకులు ఆళ్ల చిన్న రమణయ్య సహకారంతో తురిమెర్ల గ్రామంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా వైసీపీ సెక్రటరీ ఆర్గనైజర్ శ్రీపోలేపల్లి అనిల్‌రెడ్డి, కావలి నియోజకవర్గ బూత్ కమిటీ విభాగ అధ్యక్షులు శ్రీ వరుణ్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు తాళ్లూరు శేఖర్ నాయుడు, మండల ఉపాధ్యక్షులు చింతలబోయిన వెంకటేశ్వర్లు, మండల యూత్ అధ్యక్షులు వట్టికాయల మాధవరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు పల్లవరపు సురేంద్ర, మాలకొండయ్య, అల్లం వెంకయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత కలిసిన మండల ఎంపీపీ గండవరం సుగుణ



**ముత్తుకూరు, జులై 8, ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజితను ఎంపీపీ గండవరం సుగుణ మంగళవారం వారి ఇంటి వద్ద మర్యాదగా పూరకంగా కలిశారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ త్వరలో సూపరీ పాలన రాబోతుందని ఆమె అన్నారు. కార్యకర్తలు నాయకులు 2029 ఎన్నికల్లో సైనికులుగా పనిచేయాలని అన్నారు. అందరూ కలిసి కట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

### బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైఎస్సార్‌ఎంపిపి గండవరం సుగుణ



**ముత్తుకూరు, జులై 8, ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైఎస్సార్ అని ఎంపిపి గండవరం సుగుణ పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిని ఎంపిపి గండవరం సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి మరణించిన ప్రజల హృదయాల్లో చిరంజీవిగా ఉన్నట్టు తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్తు, రాజీవ్ ఆరోగ్య శ్రీ, 108 అంబులెన్స్ వంటి అనేక పథకాలు అమలు చేశారని తెలిపారు. ఆయన చేసిన పథకాల్లో పేదలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బందెల వెంకట రమణయ్య, గండవరం సూరి, అగ్ని, కట్ట సుబ్రహ్మణ్యం, ఎంపీటీసీ నవీన్ భాష, అశోక్ రెడ్డి, ఈదురు శ్రీనివాసుల రెడ్డి. దర్శి గుంట సాగర్, వెంకటేశ్వర్లు, సాయి, రితీష్, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో వైయస్సార్ జయంతి



**అల్లూరు,జులై 8 ప్రభాతవార్త:** వైయస్సార్ జయంతి సందర్భంగా సోమవారం అల్లూరు పాత బస్టాండ్ సెంటర్లోని వైయస్సార్ కాంస్య విగ్రహానికి వైసీపీ నాయకులు నీలం సాయికుమార్. అనంతరాజు బాలకృష్ణ రాజు . బీద రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలకు చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బత్తుల మోహన్ రెడ్డి. ఉస్మాన్ షరీఫ్. మేడ మాధవ. సురేష్ రెడ్డి. పర్సినేటి రాజ. చెంతటి కరుణాకర్. బాలు. సోనీ . శశి రెడ్డి. మల్లికార్జున. అభిషేక్ వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రసన్నను హత్య చేసేందుకే కుట్ర

**- నల్లపరెడ్డి కుటుంబంపై దాడి అమానుషం**




**కోవూరు జులై 8 ప్రభాతవార్త :** మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని హత్య చేసేందుకే రాత్రి వేళ రౌడీ మూకలు మారణాయుధాలతో ఇంట్లో జొరబడి నెల్లూరు జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా భీభత్సం సృష్టించి నూతన సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసన్నకుమార్‌రెడ్డి నివాసంలో మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు ఇటువంటి దారుణ సంఘటనలు ఏనాడు కూడా చోటు చేసుకోలేదన్నారు. 50 దశాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన నల్లపరెడ్ల కుటుంబంపై ఇటువంటి దాడి సభ్యసమాజం చీదరించుకునేలా ఉందన్నారు. రౌడీ మూకలు వందలాది మంది మారణాయుధాలతో ఒక్కసారి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లో జొరబడి ఆ సమయంలో వారెవరు లేని విషయాన్ని పసిగట్టి ఇల్లు మొతనతం ధ్వంసం చేశారని పేర్కొన్నారు. వేమిరెడ్డి దంపతులకు డబ్బులు ఇస్తే మనుషులు వస్తారని, వైసీపీ స్వచ్ఛందంగా వచ్చే అభిమానులు వేలల్లో ఉన్నారన్నారు. ప్రస్తుతం జరిగిన ఈ ఘటన ఎవరి కారణంగా ఎవరు చెప్తే జరిగిందో ప్రత ఒక్కరికీ తెలుసని ఈ దాడిపై తమకు సంబంధం లేదని ఎమ్మెల్యే పేర్కొంటే నమ్మే పరిస్థితిలో జిల్లా ప్రజానీకం లేదన్నారు. రానున్న రోజుల్లో ప్రసన్నకుమార్‌రెడ్డి ద్వారా ఇంకేం నిజాలు బయటకు వస్తాయనే ఉద్దేశంతోనే ఈ దాడి జరిగిందని భావిస్తున్నామన్నారు. ప్రశాంతంగా ఉన్న జిల్లాలో వేమిరెడ్డి దంపతుల కారణంగా అశాంతి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న వైసీపీ సమావేశంలో ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడిన ఆమటల్లో తప్పేం ఉందని పేర్కొన్నారు. ఈ సంఘటన జరిగి ప్రస్తుతం 20 గంటలు కావస్తున్నా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పోలీసుల తీరుకు అద్దం పడుతుందని శాసనమండలి సభ్యులు, జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇటువంటి సంఘటనలు ఎక్కడా జరగలేదని, ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ మంత్రికే ఇటువంటి పరిస్థితి జరిగితే సామాన్యుడి పరిస్థితి ఏమిటన్నారు. సంఘటన జరిగే సమయంలో పోలీసులు వచ్చినా ఒక్కరిని కూడా పట్టుకోకపోవడం ఏమిటని ప్రశ్నించారు.

**- సారీ చెప్పే పరిస్థితే లేదు**

కోవూరు ఎమ్మెల్యే గురించి నేను చెప్పింది నిజమే అని వెనక్కి తగ్గి సారీ చెప్పే పరిస్థితి లేదని మాజీ మంత్రి ప్రసన్నకుమార్‌రెడ్డి ఘాటుగా పేర్కొన్నారు. గత సంవత్సర కాలంగా కోవూరు నియోజకవర్గంలో అభివృద్ధి ఏమీ జరగకపోతే తనను విమర్శించానే తప్ప తనపై వ్యక్తిగత విమర్శలు చేయడంతోనే ఆమెకున్న నిజాలను ప్రజల ముందు ఉంచానన్నారు. గత దశాబ్దాల కాలంగా జిల్లాలో మా కుటుంబంతో పాటు నేదురుమల్లి ఆనం కుటుంబాలు ఉన్నాయని, ఎప్పుడు కూడా ఇటువంటి దారుణాలు జరగలేదన్నారు. ఆ భగవంతుడు ఆ సమయంలో నన్ను బయటకు పంపడంతో బ్రతికి బయట పడ్డానని లేకపోతే తన పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. గంజాయి మత్తులో దాడి చేసిన వారిని, దాడులకు కారణమైన వారిని వెంటనే అరెస్టు చయాలని ఈసందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుంచి భారీ వచ్చిన నేతలు, అభిమానులు ఉన్నారు.

## బందోబస్త్ పరిస్థితులను పరిశీలించిన ఎస్పీ

**- ప్రశాంతంగా అట్టహాసంగా రొట్టెల పండుగ**



**నెల్లూరు క్రైమ్, జులై 8, ప్రభాతవార్త:** రొట్టెల పండుగలో అతి ముఖ్యమైన ఘట్టమైన గంధమహోత్సవం పోలీసు బందోబస్త్ నిఘా నీడలో సోమవారం అర్ధరాత్రి వైభవంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ ధన్యవాదాలు తెలిపారు. వృద్ధులకు, దివ్యాంగులకు దర్గా దర్శనం మరియు రొట్టెల మార్పిడికి అన్ని విధాల సహకరిస్తూ వారికీ దర్శనాలు, రొట్టెల మార్పిడి సజావుగా జరిగేటట్లు సేవలు అందిస్తున్న నెల్లూరు పోలీసులను యాత్రికులు అభినందించారు. బారాషాహీద్ దర్గా నందు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసిన డ్రోన్, పిటిజెడ్, సిసిటీవీ ఫుటేజిలను పరిశీలించి, బందోబస్త్ సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. మంగళవారం 42 మంది తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రుల వద్దకు పోలీసులు చేర్చారు. సిసిఎస్ పోలీసులు ముగ్గురు పిక్ పాకెట్ సస్పెక్ట్‌లను అదుపులోకి తీసుకున్నట్లు, నగదు, బట్టలతో ఉన్న మూడు బ్యాగ్ లను బాధితులకు అందజేయడం జరిగిందని ఎస్పి తెలిపారు. బాధితులు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. మూడో రోజు సుమారు 7500 యాత్రికుల వాహనాలను ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా పార్కింగ్ చేకున్నట్లు వెల్లడించారు. దర్గాలోనికి ప్రవేశం, నిష్క్రమ ప్రదేశాలలో బారికేడింగ్, ఘాట్‌లో రొట్టెల మార్పిడి ప్రదేశాలను స్వయంగా వెళ్ళి సందర్శించి అధికారులకు పలు సూచించారు. టౌన్ పరిధిలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా వాహనాలను నిర్దేశించిన ప్రదేశాలలో మాత్రమే పార్కింగ్ చేసి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలన్నారు.

## ఘనంగా వైఎస్ జయంతి



**జలదంకి, జులై8, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,దివంగతనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతిని మండలకేంద్రమైన జలదంకిలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు.వైసిపి మండల కన్వీనర్ ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసివున్న వైఎస్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.జోహార్ వైఎస్ఆర్ వంటి నినాదాలతో ఆప్రాంతం హోరెత్తించారు.అనంతరం వైఎస్ చిత్రపటానికి పూలమాలలువేసి వైఎస్ఆర్ కార్యకర్తలు నాయకులు కోలాహలం మధ్య ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి కేక్‌నుకట్‌చేశాడు.స్వీట్స్ పంచిపెట్టారు.ఈసందర్భంగ ఇస్కా మాట్లాడుతు వైఎస్ హయాంలో రాష్ట్రం సుభిక్షంగ వెలుగొందిదన్నారు. మరుపురాని మహానేత ప్రజాపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో వున్నారని కొనియా డారు.ఈకార్యక్రమంలో కోర్సిపాటి రామిరెడ్డి,బికె అగ్రహారం రఘురామిరెడ్డి,వాకా మహదేవరెడ్డి,ఎస్వి శేషారెడ్డి,దేవరపల్లి మధుసూదన్‌రెడ్డి,దండా అనిల్‌కుమార్‌రెడ్డి, తదితరనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అంతకుముందు జట్‌పిటిసి సభ్యురాలు మేదరమెట్ల శివలీలమ్మ,తిప్పారెడ్డి ఇందిరమ్మలు వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## పులిగుంట,మేదరమెట్ల మంతనాలలో మర్మమేమిటో



**జలదంకి,జులై8,ప్రభాతవార్త:** జలదంకిలో మంగళవారం అధికార టిడిపి మండల కన్వీనర్ పులిగుంట మధుమోహన్‌రెడ్డి,ఎ సిపి నేత జట్‌పిటిసి సభ్యురాలు మేదరమెట్ల శివలీలమ్మల మధ్య మంతనాలు ఇరుపార్టీల కార్యకర్తల మెదళ్ళకు పనిపెట్టించాయి. మధుమోహన్‌రెడ్డి సపరిపాలనలో తొలిఅడుగుకై పయనమైన నేపధ్యంలో శివలీలమ్మ వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొనేందుకు జలదంకికి విచ్చేశారు.ఆయ్యా మధురెడ్డి బాగున్నావ అంటు జట్‌పిటిసి పలకరించడంతో,తల్లీ బాగున్నాను అంటు టిడిపి కన్వీనర్ బదులిచ్చాడు.అయితే అంతటితో ఆగక వారిద్దరు ఏదో సబ్జెక్టుపై కొంత సీరియస్‌గానే చర్చించుకోవడం కనిపించింది.అది గమనిస్తున్న ఇరుపార్టీ కార్యకర్తలు నాయకులు ఇదేదో కొంత మర్మమేనంటు చర్చించుకోవడం మొదలుపెట్టారు.ఇటీవల వైసిపి మండల ముఖ్యనేతలు కొందరు సైకిలెక్కబోతున్నారంటు జోరుగ ప్రచారం జరిగిన నేపధ్యంలో వీరిద్దరి కలసి మాట్లాడుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.ఇది మండలంలో హాట్ టాపిక్‌గ మారివుండడం విశేషం.

## ఉద్యోగ భద్రత కల్పించలంటు మంత్రి లోకేష్‌కి వినతి



**కలువాయి జులై 8 ప్రభాతవార్త :** గోపాల మిత్రులకు ఉద్యోగ భద్రత కల్పించాలంటు నెల్లూరుకు వచ్చిన రాష్ట్ర విద్యా, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్‌ను కలిసి కలువాయి మండల జిల్లా గోపాల మిత్రులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తు 1999-2020 సంవత్సరంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో గోపాల మిత్ర వ్యవస్థను నియమించడం జరిగిందని అప్పటి నుండి రైతులకు అందుబాటులో ఉంటు కృత్రిమ,గర్భదారణ ద్వారా మేలు జాతి పశువులను ఉత్పత్తి చేస్తు ప్రథమ చికిత్స ప్రభుత్వం చేపట్టే పలు కార్యక్రమాలలో పశుసంవర్ధక శాఖకు రైతులకు అనుసంధాన కర్తలుగా వ్యవహరిస్తు జీవనం కొనసాగిస్తున్నామని మంత్రికి విన్నవించారు.2019 సంవత్సరంలో గత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తు 16500 జీతం ఇస్తామని ముఖ్యమంత్రి అయిన తరువాత గోపాలమిత్ర వ్యవస్థను రద్దు పరచి 6500 రూపాయాలు గౌరవ వేతనంతో రైతు భరోసా కేంద్రాలలో పిహెచ్ఎ ఇంచార్జిలుగా కొంతమందిని తమ పశువైద్య కేంద్రాలలో అటెండర్లుగా కొంతమందిని 5 సంవత్సరాలు ఇబ్బందులకు గిరి చేసిన సంగతిని మంత్రికి వివరించారు. అదే విధంగా నారా లోకేష్ పాదయాత్ర సమయంలో ప్రభుత్వం వచ్చిన వెంటనే గోపాల మిత్రులకు ఖచ్చితంగా న్యాయం చేస్తానని హామి ఇస్తు కూటమి మ్యానిపెస్టో నందు పొందు పరచారంటు ప్రస్తుత ప్రభుత్వం వచ్చి ఒకటిన్నర సంవత్సరం అయినా మాకు ఎలాంటి న్యాయం జరగలేదని ఆయనకు విన్నవించుకుంటు వినతి పత్రం అందజేశారు. ఇందుకు మంత్రి లోకేష్ క్యాబినెట్ సమావేశంలో పశుసంవర్ధక శాఖ మంత్రితో మాట్లాడి గోపాల మిత్రులకు న్యాయం చేస్తానని హామి ఇచ్చారంటు వారు తెలిపారు.

## పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగ నిలిచిన వైఎస్ఆర్

**కావలిరూరల్,జులై8,ప్రభాతవార్త:** పేదప్రజలకు అండగ వుండేందుకు అనేక అభివృద్ధి,సంక్షేమ పదకాలను ప్రవేశపెట్టి పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగ నిలిచిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయవైఎస్ రాజశేఖరరెడ్డని కావలి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్,కావలి మాజీ శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపాడు,స్వర్గీయ వైఎస్ఆర్ 76వ జయంతి సందర్భంగ మాజీ ఎంఎల్ఏరామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కావలి తహసిల్‌దార్ కార్యాలయంవద్దనున్న స్వర్గీయ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.ఈసందర్భంగ రిమిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు.రాష్ట్ర ప్రజల ఆరాధ్యదైవం వైఎస్ఆర్ అని ప్రతి ఒక్కరి గుండెల్లో వున్నారని తెలియజేశారు.ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పదకాలను గత ముఖ్యమంత్రులుప్రస్తుత ముఖ్యమంత్రులు తొలగించాలన్న సాహసం చేయలేకపోతున్నారన్నారు.ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోయేందుకు ఆయనకంటే ఒక అడుగు ముందుకేసి ఆయన తనయుడుమాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరెన్నో సంక్షేమ పదకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలు మన్ననలను పొందారన్నారు.రైతులకు అండగ వుండి అపర బగీరదుడిగ వైఎస్ఆర్ రైతుల గుండెల్లో నిలిచిపోయారన్నారు.రాష్ట్రాబివృద్ధికోసం పాటుపడింది ఇద్దరేఇద్దరని ఒకరు వైఎస్ఆర్,మరొకరు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డన్నారు.టిడిపి పార్టీ ఎన్‌టిఆర్ పేరుచెప్పుకొని లబ్దిపొందుతుందని అటువంటిగొప్పనేత ఎన్‌టిఆర్‌కు వెన్నుపోటు పొడిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడని అన్నారు.ఇప్పటికి కూడ ఎన్‌టిఆర్ పేరు చెప్పుకునే పరిస్థితి టిడిపికి లేదన్నారు.ఇచ్చిన హామీలేకాకుండ ఇవ్వని హామీలుకూడ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారని అన్నారు.చంద్రబాబు అబద్దపు హామీలవల్లకాని ఇవిఎమ్‌లవల్లకాని ఏవిదంగానో ప్రజలు మోసపోయారో తెలియదన్నారు.గత వైసిపి పాలనలో టిడిపి నాలుగేళ్ళు బైటకు రాలేదని తెలియజేశారు.ప్రస్తుతం పేదప్రజలకు అండగ వుండాలని కూటమి ప్రభుత్వం ఏర్పడి ఒక్క సంవత్సరం అయిన ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు.ప్రజలకోసం పోరాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డికి అండగ వున్నందుకు సంతోషంగ వుందన్నారు.టిడిపి ఎన్ని కేసులు పెట్టిన ఎక్కడాకూడ భయపడకుండ జగనన్న వెంట నడుస్తున్న ప్రతి కార్యకర్తలు అండగ వుంటానన్నారు.కావలి నియోజకవర్గంలో అక్రమ కేసులు పెట్టి ఏవిదంగ ఇబ్బందులు పెడుతున్నారో అన్నీ చూస్తున్నామన్నారు.ఎన్ని ఇబ్బందులు పెట్టిన,జైలుకు పంపిన బెదిరేది,తొణికేది లేదన్నారు.నాలో ప్రవహిస్తుంది వైఎస్ రక్తమని ఆయన ఆశయాలకనుగుణంగ పేదప్రజలకు అండగ వుంటామని తెలియజేశారు.ఇప్పటికైనా టిడిపి నాయకులకు ప్రజలు ప్రజలు అవకాశం ఇచ్చారని ఇచ్చిన వాగ్దానాలను అమలుచేసి మంచిపేరు తెచ్చుకోవాలన్నారు.లేదంటే వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రజలకోసం ముందుకొచ్చి ప్రజల సమస్యలు తీరేవరకు పోరాటాలు కొనసాగిస్తామన్నారు.వైఎస్ఆర్ ఆశయాలకోసం పేద ప్రజలకు అండగ వుండేందుకు అందరు కృషిచేద్దామన్నారు.అనంతరం భారి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి కావలి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డిశివకుమార్‌రెడ్డి,జల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు,జిల్లా ఎస్‌సిసెల్ అధ్యక్షుడు పందిటి కామరాజు,వైసిపి నాయకులు దామిశెట్టి సుధీర్‌నాయుడు,జంపాని రాఘవులు,నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి,కేతిరెడ్డి జగదీష్‌రెడ్డి,షేక్ నాయబ్‌రసూల్,కుందుర్తి కామయ్య,షేక్ షాహుల్,చెన్ను ప్రసాద్‌రెడ్డి,పరమేశ్వరి,ఇర్ల సురేష్,వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానేత వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**వరికుంటపాడు,జులై8,ప్రభాతవార్త:** మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగ గ్రామ పార్టీ నాయకులు అడుసుమల్లి సిసింద్రి,గుర్రం వెంకటేశ్వర్లు,జంపాల హైమారావు ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కేక్‌ను కట్‌చేసి వైఎస్ఆర్ స్మృతులను నెమరువేసుకున్నారు.ఈసందర్భంగ ఉదయగిరి నియోజకవర్గ బూత్‌కమిటి అధ్యక్షుడు ఎర్రగూటి చెంచురెడ్డి మాట్లాడుతు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాలలో శిఖరాగ్రాన నిలిపిన నాయకుడు వైఎస్‌రాజశేఖరరెడ్డని కొనియాడారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ బిసిసెల్ అధ్యక్షుడు మానం మస్తానయ్య,నేతలు కుర్రా నాగేశ్వరరావు,జంపాల సందీప్,వేముల సుదాకర్,కోమటికుంట్ల శివ,ముంగరషామ్యూల్,దగ్గుపాటి వెంకట్రావు,వెంకటేశ్వర్లు,షిండే భాస్కర్,దేవరపు మధు,అడుసుమల్లి కృష్ణయ్య,పచ్చవ భూమయ్య,కొల్లా వెంకటేశ్వర్లు,మారంరెడ్డి శివారెడ్డి,కొల్లా వెంకట్‌నారాయణ,రవి,నవీన్‌బాలు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రేసులో పోలుపోయిన శ్రీకాంత్‌యాదవ్



వరికుంటపాడు,జులై8,ప్రభాతవార్త:వరికుంటపాడు గ్రామ పంచాయతి సర్పంచ్ రేసులో పోలుపోయిన శ్రీకాంత్‌యాదవ్ అదికార తెలుగుదేశంపార్టి నుంచి రేసులో ముందంజలో వున్నారు.సామన్య కార్యకర్తగ వుండి తన తండ్రి అయినటువంటి పోలుపోయిన మాలకొండయ్య(వాజ్‌పేయ్) వారసత్వాన్ని కొనసాగిస్తు వరికుంటపాడు పంచాయతి రాజకీయ చిత్రంలోఅందరి మన్ననలను పొందిన శ్రీకాంత్‌యాదవ్ పంచాయతి ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇప్పటికే సన్నాహాలు చేసుకున్నారు.1983వ సంవత్సరంలో ఎన్‌టిఆర్ తెలుగుదేశంపార్టీని స్థాపించినప్పటినుంచి పోలుపోయిన మాలకొండయ్య పార్టీకి వీర విధేయులుగ వుంటు స్వర్గీయ మాజీ మంత్రి మాదాల జానకిరామ్‌కి ప్రియ శిష్యుడిగ పేరు తెచ్చుకున్నాడు.శ్రీకాంత్ తల్లి పోలుపోయిన వెంగమ్మ వరికుంటపాడు ఎంపిపిగ తనదైన పాలన సాగించారని ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.తల్లి,దండ్రుల రాజకీయ ఉనికిని కాపాడుతు శ్రీకాంత్‌యాదవ్ మండల తెలుగుయువత అధ్యక్షుడిగ మండలపార్టి ప్రధానకార్యదర్శిగ యూనిట్ ఇన్‌చార్జ్‌గ సక్రమంగ భాద్యతలు నిర్వహించారు .వైసిపి ఆగడాలను అడ్డుకొని తెలుగుదేశంపార్టి కష్టకాలంలో వున్నపుడు నిబద్దతతో పార్టికోసంపనిచేసి కేసులకు సైతం భయపడకుండ 2024 అసంబ్లి,పార్లమెంట్ ఎన్నికల్లో వరికుంటపాడు పంచాయతితోపాటు మండలంలో టిడిపికి మెజారిటి తీసుకురావడంలో తనదైన పాత్ర వహించారుబలమైన బిసి సామాజిక వర్గానికి చెందిన నేతగ మండలంతోపాటు నియోజకవర్గంలో గుర్తింపు వున్న నాయకుడు శ్రీకాంత్‌యాదవ్ పంచాయతి సర్పంచ్‌గ పోటీచేస్తే ఏకగ్రీవం అయ్యేందుకు ఎక్కువ అవకాశాలున్నాయి.ఆయన రాజకీయ చతురతను తట్టుకొని ఎవ్వరు పోటిచేసే అవకాశం లేదంటు నాయకులు చెప్పుకోవడం విశేషం.నియోజకవర్గ నేతలతోపాటు జిల్లా నేతల ఆశీస్సులు మెండుగ వున్నాయి.

### 14వ వార్డు ముసునూరు నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**కావలిరూరల్, జులై 8 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుశారం,కావలి నియోజక వర్గం శాసన సభ్యులు శ్రీ దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కావలి పట్టణంలో ని 14వ వార్డు ముసునూరు నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వార్డు లోని అరుంధతి వాడ నందు ఇంటింట తిరిగి కరపత్రములు పంపిణీ చేసి ప్రభుత్వం పట్ల వారి యొక్క అభిప్రాయం తెలుసుకుని వారి యొక్క సమస్యలను ప్రభుత్వం మరియు అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కారం చేస్తామని తెలియజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి మరియు క్లస్టర్ ఇన్చార్జ్ జ్యోతి బాబురావు,కో క్లస్టర్ ఇన్చార్జ్ భోగ్యం కిషోర్ రెడ్డి,యూనిట్ ఇన్చార్జ్ లింగం మాల్యాద్రి,కో యూనిట్ ఇన్చార్జ్ బిట్రగుంట వెంకట్రావు, 132వ బూత్ కన్వీనర్ రావినూతల వెంటేశ్వర్లు మరియు మందా బాల కోటయ్య,మందా ప్రభాకర్,మందా వెంకటేశ్వర్లు,పోతిపోగు పోలయ్య,యలసిరి ఇసాక్,మర్లపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ కార్యాచరణకు దళితులంతా ఏకతాటిపైకి రావాలి ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షాలు మాదిగ




**కావలిరూరల్, జులై 8 ప్రభాతవార్త :** దళితుల సమస్యల పరిష్కారానికి, భవిష్యత్ కార్యాచరణ రూపకల్పనకు ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలన్నీ ఒకే తాటిపైకి రావాలని ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బిక్షాలుభిక్షలు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన గుంటూరు జిల్లా, తాడేపల్లి వద్ద సి ఎస్ ఆర్ కళ్యాణ మండపం నందు ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ అధికారులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.మందకృష్ణ మాదిగ చేసిన వర్గీకరణ పోరాటం భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని ఆయన కృషి వల్ల ఇతర కులాలకు కూడా ప్రయోజనం కలిగిందని బిక్షాలు మాదిగ కొనియాడారు.దళితుల సమస్యలకు ఉమ్మడి వేదిక ద్వారానే పరిష్కారం లభిస్తుందనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. వర్గీకరణతో మంచి జరిగిందని భావించే ఎస్సీ ఉద్యోగులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చని ఆయన స్పష్టం చేశారు.విడిపోయిన కులాలు, సంఘాలు ఒకే వేదికపైకి రావడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడు తుందని సమాజంలో సామాజిక న్యాయాన్ని కోరుకునే ప్రతి ఉద్యోగి ఈ కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన ఆహ్వానించారు. వర్గీకరణకు కీలక భూమిక పోషించిన మందకృష్ణ మాదిగకు సహకరించిన బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి ప్రభుత్వం కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే వర్గీకరణకు సహకరించిన ప్రభుత్వాలకు, నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈ ఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు కొప్పర్తి కొండయ్య మాదిగ, జాతీయ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, బెజవాడ పాపయ్య మాదిగ, మంద వెంకటేశ్వర్లు మాదిగ, అక్కిలిగుంట యేసు రత్నం, గంటా చంద్రశేఖర్, రావినూతల చిన్న రాములు, వేముల విజయ్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### మహిళలను కించ పరచడం వైకాపా నేతలకు పరిపాటిగా మారింది బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్




**కావలిరూరల్, జులై 8 ప్రభాతవార్త :** మహిళలను కించపరచడం, వాళ్లను వ్యక్తిగతంగా టార్గెట్ చేయటం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు పరిపాటిగా మారిందని ఇటువంటి నాయుకుల పై ప్రజలే తిరుగుబాటు చేసే రోజులు కూడా వచ్చే పరిస్థితి ఉందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ రాష్ట్రంలో అలజడులు సృష్టించి భయానక వాతావరణం కల్పించేందుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాపత్రాయ పడుతుందని దానిలో భాగమే కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు నిదర్శనం అన్నారు. ఏదైనా రాజకీయ అంశాలు ఉంటే వాటి పై మాట్లాడాలే కానీ ఒక మహిళా శాసన సభ్యురాలు పై సభ్య సమాజం తలదించుకొనేలా మాట్లాడటం ప్రసన్న కుమార్ రెడ్డికి తగదన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ ఖండిస్తుందని తెలిపారు. అలానే ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటి పైన దాడిని కూడా భారతీయ జనతా పార్టీ ఖండిస్తుందని ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యంలో మంచివి కావని తెలిపారు. గతంలో కూడా అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిని అలానే ఎంతో మంది మహిళా నేతలను కించపరిచింది కూడా వైసీపీ నేతలే అన్నారు. అలానే మా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ పైన మా పార్టీ మాజీ అధ్యక్షురాలు పురందేశ్వరీ పైన కూడా విజయసాయిరెడ్డి హేయమైన మాటలు మాట్లాడలేదా అని ప్రశ్నించారు. ఈ మధ్యకాలంలో కూడా జగన్మోహన్ రెడ్డి ఎక్కడ పర్యటించినా అక్కడ గొడవలు చేయటం శాంతిభద్రతలకు విఘాతం కల్పించటం ఒక పథకం ప్రకారమేచేస్తున్నారని తెలిపారు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ రాష్ట్రంలో ఇసుక, గ్రావెల్, మద్యం మాఫియా చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. అలానే ప్రభుత్వ భూములను కూడా కబ్జా చేసిన ఘనత కూడా వారిదే అన్నారు. కావలిలో కూడా 125 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అధికారులను విచారణకు ఆదేశిస్తే వాటిని సర్వే కూడా చేసి వాస్తవాలను బయట పెట్టారని తెలిపారు. ఇప్పటికైనా కూటమి నాయకులు కూడా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వీరు సృష్టించే దౌర్జన్యాలు, బెదిరింపులను తిప్పికొట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందా కిరణ్, ఎస్సీ మోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుసు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వాయిగండ్ల వెంకట సుదీర్, ప్రధాన కార్యదర్శి కూరాకుల సవీంద్ర, నాయకులు మురళి కృష్ణ,మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లతో సమావేశం



**సైదాపురం, జులై 8, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే సందర్భంగా వైద్యులు శ్రావణిఆధ్వర్యంలో మంగళవారం ఆశా వర్కర్లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో గర్భవతిని గుర్తించి వాళ్ల పేర్లు నమోదు చేయాలని సూచించారు. ప్రతి గర్భవతిని ప్రతి నెల డాక్టర్ దగ్గరకు తీసుకువచ్చి చెకప్ చేయించి వారికి సంబంధించిన మందులను అందించేలా చేయాలని తెలిపారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులపై గర్భవతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ పద్మ, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్పీలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలన



**సైదాపురం, జులై8, ప్రభాతవార్త** : మండలంలోని కొమ్మిపాడు, లింగన్నపాలెం, చాగణం గ్రామంలో ఆర్టికల్చర్‌కు సంబంధించి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేస్తున్న పనులను ఎంపీడీఓ సీహెచ్ రవీంద్రబాబు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డులు కలిగిన లబ్దిదారునికి ఉపాధి పని కల్పించాలని అన్నారు. ముఖ్యంగా రూ.307లు గిటుబాటు అయ్యే విధంగా ఉపాధి పనులు చేయించాలని తెలిపారు. అనంతరం ఐవీఆర్ఎస్ కార్డులను పంచాయతీల నందు పంపిణీ చేశారు.

## ఎమ్మెల్యే ప్రశాంతమ్మపై ప్రసన్న వ్యాఖ్యలు ఖండించిన ఎంపీ సీఎం రమేష్



**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త – వైద్యం** : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై ఓటమిని జీర్ణించుకోలేక వైసీపీ నేత ప్రసన్న నీతి తక్కువ మాటలు మాట్లాడుతున్నారన్నారు అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ఎక్స్ వేదికగా అయన స్పందిస్తూ ప్రసన్న అసభ్యకర వ్యాఖ్యలను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలని పిలుపు నిచ్చారు. ప్రసన్న బాటలకి సభ్య సమాజం సిగ్గుపడుతుందన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం రాజకీయ నాయకులకు తగదని ఎంపీ సీఎం రమేష్ హితవు పలికారు.

## అడుగు అడుగున సుపరిపాలనకు జననీరాజనాలు..!



**వింజమూరు, జులై 8, ప్రభాతవార్త** : వింజమూరు మండలం జనార్ధనపురం పంచాయతీలో మండలం టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సారథ్యంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి నిర్వహించారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికి తిరిగి వివరిస్తూ సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు గ్రామస్తులు మాట్లాడుతూ మన ప్రభుత్వం మంచి ప్రభుత్వం ఈ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలకు కొదవ లేదు, అన్ని పథకాలు అందుతున్నాయి అంటూ, ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందని, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సారథ్యంలో ఉదయగిరి సిరుల గిరిగా అభివృద్ధి చెందుతుంది అని, ఇందులో ఎలాంటి సందేహం లేదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహఖ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, మండల కో కన్వీనర్ మంచాల శ్రీనివాసులు నాయుడు, పట్టణ అధ్యక్షులు కోదూరు నాగిరెడ్డి, యూనిట్ ఇన్‌చార్జీ కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, తాళ్లూరి మాధవ, గ్రామ కమిటీ అధ్యక్షులు నల్లపునేని నాగేంద్ర, కిలారి మాలకొండయ్య, కిలారి కొండయ్య, బూత్ కన్వీనర్ కర్నాటి మోహన్‌రావు, నల్లపునేని నాగ మల్లేష్, రావుపాలడుగు చిన్న మాల్యాద్రి, కర్నాటి వెంకయ్య, కర్నాటి పుల్లయ్య, కుక్కపల్లి గోపి తదితరులు ఉన్నారు.

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలను ఖండించిన బొల్లినేని వెంకట రామారావు



**వింజమూరు, జులై 8, ప్రభాతవార్త** : కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న చేసిన వ్యాఖ్యలను తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, ఉదయగిరి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తీవ్రంగా ఖండించారు. మహిళ అని కూడా చూడకుండా సంస్కారరహితంగా మాట్లాడటం దారుణమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలకు మహిళలపై అభిమానం లేదా గౌరవం ఎప్పటికి లేదని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఆ పార్టీ అధినేత సొంత చెల్లెలిని పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలవడానికి వెళ్లిందని షర్మిలపై కూడా అసభ్య వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ వైసీపీకి సంస్కారాలే లేవని తీవ్రంగా విమర్శించారు. వైసీపీ అధినేత బాటలోనే ఆ పార్టీకి చెందినమిగిలిన నాయకులు నడుస్తున్నారని పేర్కొన్నారు. మహిళల పట్ల వైసీపీ నేతలు ఏ విధమైన దృష్టితో ఉన్నారో ప్రజలకు మరోసారి బట్టబయలైందన్నారు. మహిళలను అవమానించే వ్యాఖ్యలు చేసే నాయకులను ప్రజా జీవితంలోకి అనుమతించరాదని, అటువంటి నేతలను ప్రజలు బహిష్కరించాలని బొల్లినేని వెంకట రామారావు పిలుపునిచ్చారు.

## పథకాల సృష్టికర్త దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి



**కోవూరు జులై 8 ప్రభాతవార్త** : ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పనిచేసిన దివంగత నేత రాశేఖర్‌రెడ్డి చేపట్టిన పలు పథకాలు నేటికీ భారతదేశం అంతటా ఆదర్శంగా నిలిచిపోయాయని వైసీపీ నేతలు పేర్కొన్నారు. కోవూరులోని మైథిలి సెంటర్‌లో ఉన్న ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ఆ మహనీయుడు పరిపాలించిన ఆ పది సంవత్సరాలు రాష్ట్రానికి ఒక స్వర్ణయుగంలా ఉందన్నారు. సంక్షేమం , అభివృద్ధి చేసిన చూపిన మహనీయుడు ఆయనే అన్నారు. అటువంటి వ్యక్తులు అరుదుగా పుడతారని, ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అనూప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, వైసీపీ నేతలు చిరంజీవి, మల్లికార్జున్‌రావు, సుధాకర్‌రెడ్డి, జానా గౌడ్, శ్రీధర్, ఆదిపరెడ్డి, ప్రసాద్, రమణయ్య, శ్రీధర్‌రెడ్డి, జగన్, శివకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. అనంతరం జాతీయ రహదారిలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## సంక్షేమ ప్రధాత వైఎస్ఆర్



**వరికుంటపాడు, జులై 8, ప్రభాతవార్త** : సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగ నిలిచిన మహానేత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డని వైసిపి మండల కన్వీనర్ మందలపు తిరుపతి నాయుడు మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహమద్‌లు అన్నారు. మంగళవారం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి సందర్భంగ మండలపార్టీ ఆద్వర్యంలో ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. వైఎస్ఆర్ చిత్ర పటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి వైఎస్ఆర్ అమరహై వంటి నినాదాలతో నివాళులర్పించారు. ఈసందర్భంగ వారు మాట్లాడుతు దేశ చరిత్రలోనేప్రజల గుండెల్లో సంక్షేమ పదకాలు అందించి చిరస్థాయిగ నిలిచిన ఏకైక వ్యక్తి రాజన్న అని కొనియాడారు. విద్యా, వైద్యంకు పెద్దపీటవేస్తు పరిపాలన సాగించిన నేత వైఎస్ఆర్ అని కీర్తించారు. ఈకార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యుడు మాగంటి శ్రీనివాసులు, నేతలు బొద్దు వెంకటేశ్వరరెడ్డి, చన్నారాయుడు, తిరుపతయ్య, జక్కం శ్రీనివాసులరెడ్డి, చెంచురెడ్డి, సిసింద్రి, మధు, నరేష్, మాలకొండయ్య, తూర్పుచెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి వివిధ గ్రామాల ఆయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సభ్యసమాజం చీదరించుకునేలా ప్రసన్న మాట్లాడారు



**కోవూరు జులై 8 ప్రభాతవార్త** : కోవూరులో సోమవారం జరిగిన వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై చేసిన అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ సీనియర్ నాయకుడు నల్లపరెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఒక మహిళ అని చూడకుండా ఎమ్మెల్యేపై అసభ్యకరమైన మాటలు మాట్లాడడం సరికాదని, ఓ కుటుంబ సభ్యుడుగా దానిని తీవ్రంగా ఖండిస్తున్నా నన్నారు. ఒక మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా పత్రికలో రాయని బాషలతో విమర్శించడం ప్రసన్నకుమార్‌రెడ్డికి మంచిది కాదన్నారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో తమవంతుగా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న వేమిరెడ్డి దంపతులకు ఇటువంటి చౌకబారు విమర్శలు చేయడం మాజీ ఎమ్మెల్యేకు తగదన్నారు. వేమిరెడ్డి దంపతులు ఎలాంటి వారో జిల్లాలోని మారుమూల ప్రాంతాల వారు కూడా తెలుసని, అటువంటి వారిపై ఉచ్చనీచాలు మరిచి ఇంత నీచంగా మాట్లాడడం మంచిది కాదని హితవు పలికారు. మరోసారి మహిళల గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## ఈ-పంట నమోదు తప్పనిసరి



**కోవూరు జులై 8 ప్రభాతవార్త** :ప్రస్తుతం కోవూరు మండలంలో వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ–పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయధికారిణి టి. రజని అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు కోవూరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట సాగు చేసిన ప్రతి రైతు పంట భీమా ఎకరానికి రూ. 850లు చేసుకోవాలన్నారు. ఈ పంట భీమా నమోదు చేసుకోవడం వలన ప్రకృతి వైపరీత్యాల వలన పంటకు ఏమైనా నష్టం జరిగితే ఆ రైతు నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతు పంట దృవీకరణ పత్రం, ఆధార్, పట్టాదారు పాస్‌బుక్, బ్యాంక్ పాస్‌బెక్ తీసుకుని మీ సేవలో కానీ, సచివాలయంలో కానీ పంట భీమా నమోదు చేసుకోవాలన్నారు. ప్రస్తుతం మండలంలో కౌలు తీసుకుని వ్యవసాయం సాగు చేసే రైతులు తప్పనిసరిగా కౌలు రైతు కార్డులు పొందాలన్నారు. పంటల భీమా ఆగస్టు 15వ తేది లోగా తప్పక చేయించుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో మౌనిక, రాజశేఖర్, వీఏఏ రామలక్ష్మి, రైతులు ఉన్నారు.

## ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పనితీరు మరింత మెరుగపరచుకోవాలి



**కోవూరు జులై 8 ప్రభాతవార్త** : కోవూరు మండలంలో ప్రస్తుతం కాలనీల్లో గృహ నిర్మాణాలు చేసుకుంటున్న లబ్దిదారులకు మరింత అవగాహన కల్పించి నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తగు చొరవ తీసుకోవాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఆయన ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీ లబ్దిదారుల్లో ప్రభుత్వం ఇచ్చే నిధులు పెంచిన నేపథ్యంలో ఆ వర్గానికి సంబంధించిన లబ్దిదారులకు వీటిపై అవగాహనకల్పించి నిర్మాణాలు వేగవంతం అయ్యేలా చూడాలన్నారు. ప్రతి ఇంజినీరింగ్ అసిస్టెంట్ వారికి కేటాయించిన ప్రాంతాల్లో ప్రతి రోజూ పర్యటించి నిర్మాణాలు వేగవంతంతో పాటు సకాలంలో పూర్తయ్యేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ





**కోవూరు జులై 8 ప్రభాతవార్త** : కోవూరులోని జాతీయ రహదారిలో వెలసి ఉన్న శ్రీ షిరిడీ సాయి మందిరంలో 23వ గురుపూర్ణియ సప్తాహ మహోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. అనంతరం స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా మద్దూరు వెంకట సురేంద్ర కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ సందర్భంగా సాయి నామ సంకీర్తన, సత్సంగాలు భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం ప్రసాద వితరణ కార్యక్రమం చేప్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకురాలు పచ్చిపాల సుజాత, ఫౌండర్ ట్రస్టీ పచ్చిపాల గోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, రుత్వికులు జగదీష్ స్వామి పద్మనాభస్వామి, శేఖర్ స్వామి, భక్తులు ఉన్నారు.

## ప్రతిష్ఠాత్మకంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్‌ను నిర్వహించండి



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 8, ప్రభాతవార్త** : విద్యార్థుల ప్రతిభా పాటవాలను మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టిన మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ 2.0 ను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు విజయవంతంగా నిర్వహించాలని, అర్బన్, నెల్లూరు రూరల్ మండల విద్యాశాఖాధికారి బి.తిరుపాలు పేర్కొన్నారు. నెల్లూరులోని ఎంఈఓ కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. 10వ తేదీ గురువారం ఈ కార్యక్రమాన్ని తమ పరిధిలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు మేధావులు, పూర్వ విద్యార్థులను భాగస్వాములను చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించే ఈ కార్యక్రమానికి విచ్చేసిన పేరెంట్స్‌ను ఉత్సాహపరిచేందుకు రంగోళి, మ్యూజికల్ చైర్ తదితర స్థానిక ఆట పాటలు నిర్వహించాలన్నారు. అదే విధంగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల పేర్లపై మొక్కలు నాటి రెండేళ్ల పాటు వాటి సంరక్షణ బాధ్యతను వారే చేసుకునేలా చర్యలు చేపట్టాలని వివరించారు. విద్యార్థుల పాఠశాలలో క్రమశిక్షణగా ఉంటున్నారా, వారు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారు, ఇలాంటి విషయాలను తల్లిదండ్రులకు తెలియపరచాలని అన్నారు. అలాగే విద్యార్థుల ప్రతిభను తెలియజేసే ప్రోగ్రెస్ కార్డులను కూడా తల్లిదండ్రులకు అందించాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులంతా కార్యక్రమం యొక్క ఫొటోలను లీప్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తిని నింపి, వారిలో పోటీ తత్వాన్ని పెంచే విధంగా ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం, వారికి బోధపడేలా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## 10 లక్షల రూపాయాలు డ్రైన్‌కు శంకుస్థాపన



**బుచ్చి జులై 8 ప్రభాతవార్త** : బుచ్చిరెడ్డిపాళెంలోని సాధుశెట్టివారి వీదిలో 10 లక్షల రూపాయాలతో డ్రైనేజికి కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, సీనియర్‌నాయకులు తాళ్ళ నరసింహస్వామి, బిజెపి నాయకురాలు రామిశెట్టి రమణమ్మ, రామిశెట్టి కళ్యాణ్, బిజెపినాయకులు కాసా శ్రీనివాసులు, మైనార్టీనాయకులు సుభానీ, కాంట్రాక్టర్ సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాళ్ళ నరసింహస్వామి మాట్లాడుతు 10 లక్షల రూపాయాలతో డ్రైనేజి మంజూరు చేయించినందుకు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## బుచ్చిలో ఘనంగా వైఎస్ జన్మదిన వేడుకలు



**బుచ్చి జులై 8 ప్రభాతవార్త** : బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని వైసిపి నాయకులు టౌన్ అధ్యక్షులు షేక్ షాహుల్, రూరల్ అధ్య క్షులు చెర్లో సతీష్‌రెడ్డి నేతృత్వంలో దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు చిరస్మరణీయుడు దివంగత నేత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. 108,104, ఫీజు రియంబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి అద్భుతమైనపథకాలు ప్రవేశపెట్టిన మహనీయుడు దివంగత నేత అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఇప్పగుంట విజయ్‌బాస్కర్‌రెడ్డి , కోడూరు మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్లు యానాదిరెడ్డి, షేక్ షకిలా బేగం, కంతా అనంతమ్మ, బిత్రగుంట ప్రమీలమ్మ, మోర్ల జయంతి, మోర్ల భరత్ ,మాల్యాద్రి యాదవ్, బట్టా విల్సన్, టి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చి బస్టాండ్‌లో ప్రసన్నకుమార్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**బుచ్చి జులై 8 ప్రభాతవార్త** : బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్ సెంటర్‌లో తెలుగుయువత టౌన్ అధ్యక్షులు కారంశెట్టి వెంకట కిషోర్, సారధ్యంలో వైసిపి అధికార ప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని మహిళ అని కూడా చూడ కుండా సభ్య సమాజం తలదించుకునేలాగా మాట్లాడడం దారుణమని ఆయన ఖండించారు. రాజకీయ విమర్శలు ఉంటే రాజకీయంగా చేసుకోవాలకాని వ్యక్తిగత జీవితాల గురించి ఇష్టాను సారంగా మాట్లాడడం దారుణమని ఖండించారు. ఈ సందర్బంగా బస్టాండ్ సెంటర్‌లో ప్రసన్నకుమార్‌రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో సాయి, పార్ధసారధి, సుమన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నను వెంటనే అరెస్టు చేయాలి






**నెల్లూరు రూరల్, జులై 8, ప్రభాతవార్త** ; మహిళామూర్తులను దూషించిన కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని స్థానిక గాంధీనగర్ వాటర్ ట్యాంక్ నుంచి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి విగ్రహం వరకు మహిళలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ నందిమండలం భాను శ్రీ, టిడిపి కో క్లస్టర్ ఇంచార్జి తిప్పిరెడ్డి మమతారెడ్డి తదితరులు మాట్లాడారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పట్ల ప్రసన్న వ్యక్తిగత విమర్శలు చేయడం తగదన్నారు. మహిళా ఎమ్మెల్యేకే ఇటువంటి పరిణామం ఎదురైతే సామాన్య మహిళల పరిస్థితి ఏంటో వెంటనే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేయాలంటూ డిమాండ్ చేశారు. అనంతరం నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి విగ్రహానికి తెలుగు మహిళలు తమ వినతి పత్రం అందజేశారు.

## పోలేరమ్మ జాతరలో పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జులై 8, ప్రభాతవార్త** : నెల్లూరు 49 వ డివిజన్ జయలలిత నగర్ ఆరవపాలెం లో పోలేరమ్మ జాతరకు వైఎస్‌ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై ఆలయంలో అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు చంద్రశేఖర్ రెడ్డికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పోలేరమ్మ జాతరకు విచ్చేసి అమ్మ వారి ఆశీస్సులు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిఅన్నారు. స్థానిక ప్రజలు పోలేరమ్మ జాతరను ఎంతో చక్కగా నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వై సి పి జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయకృష్ణ రెడ్డి, వైసిపి నాయకులు ఖాదర్, సింగంశెట్టి అశోక్, సుమధర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



**నెల్లూరు రూరల్, జులై 8, ప్రభాతవార్త** : సుపరిపాలనపై తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని 30 వ డివిజన్ వందల్లూరు కాలనీ నుంచి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రారంభించారు. సంవత్సర కాలంలో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి, వారికి అందుతున్న సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ విధానాలతో ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం అయినా, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక వ్యవస్థలన్నీ గాడిలో పడుతున్నాయి. మనందరి కోసం ఇంత మంచి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మీ అందరిఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలన్నారు. క్లస్టర్ఇంచార్జ్ మన్నేపల్లి రఘు, కో క్లస్టర్ ఇంచార్జ్ పల్నాటి మస్తాన్ నాయుడు, డివిజన్ అధ్యక్షులు అత్తివరపు యాదయ్య తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నెల్లూరు సిటీ కార్యాలయంలో వైయస్సార్ జయంతి



**నెల్లూరు రూరల్, జులై 8, ప్రభాతవార్త** : నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నగర నియోజకవర్గ కార్యాలయంలో యువజన విభాగం ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని కేక్ కటింగ్, రక్తదాన శిబిరం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై..వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన విభాగం నేతలు కార్యకర్తలతో కలిసి వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి యువజన విభాగం నేతలతో కలిసి కేక్ కట్ చేసి వైఎస్ఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన యువతను చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. ఈరోజు మనందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రజానాయకుడు డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారని ఊటుకూరు నాగార్జున అన్నారు. ఆయన జీవితమే ఒక ఉద్యమం. ప్రజల కష్టాలను తెలుసుకొని సంక్షేమ పాలన అందించిన మహనీయుడు రాజశేఖర్ రెడ్డి. ఆరోగ్యశ్రీ, రైతు బీమా, విద్యార్థులకు విద్యా భద్రత – ఇవన్నీ ఆయనే అందించిన ప్రజాసేవ పథకాలు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ ఉన్న నాయకుడు జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన స్ఫూర్తితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రశాంతిరెడ్డిపై అసభ్యకర వ్యాఖ్యలను ఖండించిన

## రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమం, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ



**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త –వైద్యం** : మహిళలంటే జగన్‌కు, వైసీపీ నేతలకు ఎందుకంత చులకన భావమన్నారు మంత్రి సవితమ్మ. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై వైసీపీ నేత ప్రసన్న చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రకటన విడుదల చేశారు. మహిళల వ్యక్తిత్వాన్ని అవహేళన చేస్తూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం వైసీపీ నేతలకి ఒక అలవాటుగా మారిపోయిందన్నారు. ప్రసన్న మాటకి సభ్య సమాజం సిగ్గుపడుతుందన్నారు. వ్యక్తిగత జీవితాలని లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం మహిళలని కించపరచడాన్ని ప్రజాస్వామిక వాదులందరూ ఖండించాలని మంత్రి సవితమ్మ కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గౌరవానికి భంగం కలిగిస్తూ అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ప్రసన్నపై చట్టపర తీసుకుంటామన్నారు.

## శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు





**బుచ్చి జులై 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం గాంధీనగర్‌లో కొలువై ఉన్న శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. మంగళవారం ఉదయం 6 గంటలకు కాకడాహారతి, పూలంగిసేవ, క్షీర పంచామృతాభిషేకం,గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశస్థాపన నిర్వహించారు. ఉదయం 10 గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి,తీర్థ ప్రసాద వితరణ చేశారు. సాయింత్రం 6 గంటలకు సంధ్యహారతి, సాయి భక్త బృందం వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి 8 గంటలకు పల్లకీసేవ, శేజ్‌హారతి, తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఉభయకర్తలుగా దర్శి వెంకట సత్యం – సుబ్బరత్నమ్మ, అల్లుడు,కుమార్తె క్రిష్ణం హరీష్ మణికంఠ- వెంకటసాయిలక్ష్మీ, కుమారుడు వీర వెంకట శివ సాయి సిద్విక్, అల్లుడు ,కుమార్తె గనుపూడి మాలకొండయ్య, సౌందర్య,కుమార్తె వెంకట శివ సాన్విక లక్ష్మీ వెంకటేశ్వర ప్రోవిజన్స్, గునుపూడి శ్రీనివాసులు దంపతులు తదితరులు వ్యవహరించారు.

## సచివాలయ ఉద్యోగులు వేగవంతమైన సేవలు అందించేందుకు కృషి చేయండి :ఎంపీడీఓ



**నెల్లూరు అగ్రికల్చర్, జులై 8, ప్రభాతవార్త** మండల పరిధిలోని 18 గ్రామ పంచాయతీలలో సచివాలయాల సిబ్బంది, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఎంపీడీఓ వి.శైలేంద్రకుమార్ అన్నారు. నెల్లూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. ప్రభుత్వ పాలనలో సచివాలయాల పాత్ర ఎంతో కీలకమైందని అన్నారు. అన్ని శాఖల సిబ్బంది అంకితభావంతో పని చేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ విషయంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వివిధ సర్టిఫికెట్ల జారీ విషయంలో వేగాన్ని పెంచి, సత్వర సేవలం దించాలని కోరారు. ప్రస్తుత సీజన్లో రైతు సేవా కేంద్రాల ద్వారా అవసరమైన యూరియా పంపిణీ, ఆగష్టు మాసంలో అందించబోయే రేషన్ కార్డుల ప్రక్రియ, నూతనంగా అందించబోయే నిరుద్యోగ భృతి తదితర అంశాలలో సిబ్బంది అప్రమత్తంగా ఉండి, సత్వర సేవలు అందించేందుకు సమాయత్తం కావాలని ఆదేశించారు. పింఛన్ల మంజూరు విషయంలో జవాబుదారీతనంతో పని చేయాలని సూచించారు. విజన్ యాక్షన్ ప్లాన్ 2047కు అనుగుణంగా పనితీరు మెరుగుపరుచుకొని స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగస్వాములు కావాలని కోరారు.

## ప్రసన్నది కాళ్లబేర రాజకీయం: సోమిరెడ్డి



**నెల్లూరు, జులై 8, ప్రభాతవార్త-వైద్యం** తిట్టడం తప్పయిందని కాళ్ళు పట్టుకోవడం వైసీపీ నేత ప్రసన్నకు అలవాటేనన్నారు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి. లక్ష్మీపార్వతి పార్టీలో ఉన్న పుడు చంద్రబాబు ఇంటికెళ్లి కొడతానని నోరు పారేసుకున్న ప్రసన్న నెల రోజుల వ్యవధిలో తప్పయిందని కాళ్ళు పట్టుకున్న సంఘటన తాను కళ్లారా చూశానన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రిని నోటికొ చ్చి నట్లు తిట్టి మీఆశీర్వాదం కావాలంటూ కాళ్ళు పట్టుకున్న సంఘటన జిల్లా వాసులందరికి తెలుసన్నారు. ప్రసన్న ఓర్వలేనితనంతో అప్పట్లో రాజకీయ ప్రత్యర్థి దినేష్‌రెడ్డిని చంపేస్తానని తన అనుచరులచే బెదిరించాడన్నారు. తన తల్లి ప్రసన్నకు స్వంత మేనత్తని తన తల్లిదండ్రుల గురించి కాకాణి అనరాని మాటలు అంటుంటే కాకాణిని వేటేసుకొని తిరిగిన ప్రసన్నకు మానవత్వం లేదని మండిపడ్డారు. ప్రసన్న ఓ క్యారక్టర్ లెస్ పొలిటీషియన్ అంటూ ప్రసన్నపై ఎమ్మెల్యే సోమిరెడ్డి నిప్పులు చెరిగారు.

## ప్రసన్నకుమార్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలి

### - సీఐకు వినతిపత్రం ఇస్తున్న మహిళా నేతలు



**కోవూరు జులై 8 ప్రభాతవార్త :** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని కోరుతూ టీడీపీ మహిళా నేతలు మంగళవారం కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పోలీసులు స్పందించి వెంటనే ప్రసన్నకుమార్‌రెడ్డిని అరెస్టు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహం : ఎమ్మెల్యే



**వింజమూరు, జులై 8, ప్రభాతవార్త** రాష్ట్రంలోని చిన్న సన్న కారు ఎస్సీ, ఎస్టీ రైతులను పండ్ల తోటల సాగుకు ప్రోత్సాహాన్ని ప్రభుత్వం అందిస్తుందని రైతులు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని పొంది జీవనోపాదులు మెరుగుపరుచుకోవాలని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని నంది గుంట గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతు కోట ఎరుకలరెడ్డి పొలంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఏపీడీ మృదుల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల అభ్యున్నతే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దీర్ఘకాలిక పంటలపై మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ద్వారా ప్రోత్సహాలు అందిస్తూ మెట్ట భూముల్లో మామిడి నిమ్మ జామ బత్తాయి సపోటా తదితర పంటలను సాగు చేసే విధంగా రైతుకు వెన్నుదన్నుగా ప్రభుత్వం నిలుస్తుందన్నారు. రైతుకు సాగు విస్తీర్ణాన్ని బట్టి అవసరమైన మొక్కలను అందిస్తుందన్నారు. మొక్కలు నాటేందుకు అయ్యే ఖర్చులు మొదలు ఎరువులు దున్నకం ప్రభుత్వమే ఇస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఎకరాల్లో ఒకే రోజు పండ్ల మొక్కలను నాటడమే లక్ష్యంగా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. పండ్ల తోటలో అంతర పంటలు సాగు చేసి అధిక ఆదాయాన్ని రైతులు పొందవచ్చు అన్నారు. వ్యవసాయ పంటలతో పోలిస్తే ఉద్యాన పంటలతో రైతులకు అధిక ఆదాయం సమకూరే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం టార్గెట్ 759 ఎకరాలు కాగా ఈ ఒక్క రోజు 150 ఎకరాలలో పండ్ల మొక్కలను నాటడమే లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని 8 మండలాలలో ఉపాధిహామీ పథకం కింద మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ పథకం అర ఎకరాకు పైబడి ఐదు ఎకరాలు లోపల ఉన్న రైతులందరికి వర్తిస్తుందన్నారు. మూడు సంవత్సరాలు విడతల వారీగా పండ్ల తోటలను బట్టి ఒక్కో పంటకు ఒక్కో విధంగా ప్రభుత్వ ద్వారా ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. ఒక్క ఎకరం నిమ్మ పంటకు సుమారు మూడు సంవత్సరాలకు కలిపి ఒక లక్షా నలభై ఐదు వేల రూపాయలు అందుతుందన్నారు. అదే విధంగా రైతుల అనుమతితో ఫారం పాండ్స్‌ను తవ్వడం జరుగుతుందన్నారు. కనుక రైతన్నలు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని లాభసాటి వ్యవసాయాన్ని పొందాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, సీనియర్ నాయకులు మండల కో కన్వీనర్ మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, జయంత్‌రెడ్డి, సర్పంచ్ ఖాజారెడ్డి, ముంతా శ్రీనివాసులు యాదవ్, కొండపల్లి వెంకటేశ్వర్లు, దిండు నారాయణ, వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీనివాసులురెడ్డి, ఈసీ కృష్ణారెడ్డి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన



**సైదాపురం, జులై 8, ప్రభాతవార్త** మండల పరిధిలోని చాగణం రైతు సేవ కేంద్రం పరిధిలో మండల వ్యవసాయ శాఖాధికారిణి హైమావతి మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ద్వారా పథకం ద్వారా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ది పథకాలపై ఆమె వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం, ఖరీఫ్ పంటలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంపై వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**వింజమూరు, జులై 8, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76 వ జయంతి వేడుకలను వింజ మూరులో మంగళవారం మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారీ కేక్‌లు కట్ చేసి అభిమానులకు, కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి మరణం లేని మహానేత అని నేటికి ప్రజల గుండెల్లో సీజవంగా వైఎస్సార్ నిలిచే ఉన్నారన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం వైఎస్సార్ సంక్షేమ కార్యక్రమాలను ప్రతి పేదవాడు గుర్తించుకున్నారన్నారు. పేదవాడు మెరుగైన ఆరోగ్యం పొందేందుకు ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టి కొన్ని లక్షల ఆపరేషన్లు కార్పొరేట్ వైద్యశాలలో చేయించి వారికి నూతన జీవితాన్ని ప్రసాదించారన్నారు. అదే విధంగా గ్రామీణ పేద ప్రాంత విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబుకి వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. నేటికి పాలకులు మారిన ప్రభుత్వాలు మారినా వైఎస్సార్ తెచ్చిన సంక్షేమం తొలగించే ధైర్యం ఎవరు చేయలేరన్నారు. వైఎస్సార్ ఆశయాలు కొనసాగించేలా మరలా 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతంరాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని మళ్లీ వైఎస్సార్ పాలన కావాలంటే జగనన్న సీఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, వైసీపీ జిల్లా జాయింట్ సెక్రటరీ గణపం రమేష్‌రెడ్డి, బయ్యపురెడ్డి విజయ్‌కృష్ణారెడ్డి, మలిరెడ్డి విజయ్‌కుమార్‌రెడ్డి, మద్దిరెడ్డి వీరారెడ్డి, కర్నాటి రామిరెడ్డి అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి, ఆనంగి రాజేష్, దాదిబత్తిన రమణారెడ్డి, రోడ్డ కొండయ్య, సాంబయ్య, అనిమిరెడ్డి గూడరమణారెడ్డి,వంగాల శ్రీనివాసరెడ్డి, షేక్ నజీర్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి



**నెల్లూరు రూరల్, జులై 8, ప్రభాతవార్త** నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్‌లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమం వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాకాణి పూజితమ్మ వైఎస్ఆర్సిపి నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జెంకె వెంకటరెడ్డితో కలిసి, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై జోహార్ వైయస్సార్ నినాదాలతో రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి అందించిన సేవలు ఎనలేనివని వైఎస్ఆర్సిపి నెల్లూరు పార్లమెంట్ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి, కాకాని పూజిత గారు తెలిపారు. 108, ఫీజు రీయింబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చయాని తెలిపారు. ఈ రాష్ట్రానికి అందించిన సంక్షేమ, అభివృద్ధి పాలనను ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రోజు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆ మహానేత సేవలను స్మరించుకోవడం ఎంతో సంతోషకరమన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, 108, 104 సేవలు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, ఇందిరమ్మ ఇల్లు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలను రాజశేఖర్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గ ప్రజలకు అందించారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి అందించిన సేవలను స్మరించుకుంటూ ప్రజలు ఆయన్ని దైవంగా కొలుస్తున్నారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ గత వైసిపి ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు సంక్షేమ అబివృద్ధి పాలన అందించారని తెలిపారు. రాజశేఖర్ రెడ్డి ఆశయాలతో సాగిన జగన్మోహన్ రెడ్డి పాలనను రాష్ట్రంలో ప్రజలందరూ కోరుకుంటున్నారని త్వరలో అది సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ ఇన్చార్జులు, జిల్లా అనుబంధ సంఘాల నేతలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పుడు శివపార్వతులు అన్నావు

### - ఇప్పుడు నోరు అదుపులో పెట్టుకో - ప్రసన్న పై రూరల్ ఎమ్మెల్యే ఫైర్



**నెల్లూరు రూరల్, జులై 8, ప్రభాతవార్త** నెల్లూరు వైయస్సార్సీపీలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు ఉన్నప్పుడు ఇదే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి వాళ్లని శివపార్వతులతో పోలుస్తూ కొనియాడారని అలాంటిది పార్టీ మరి తనకి ప్రత్యర్థిగామారడంతో ఫ్రస్టేషన్‌తట్టుకోలేక ఉచేనిచ్చలు మరిచి మాజీ మంత్రి నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి దంపతులను అసభ్య పదజాలంతో మాట్లాడటం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ జిల్లా చరిత్రలో ఎప్పుడు వినని ఎవరు ఎవరి గురించి ఇంత నీచంగా దిగజారిపోయి మాట్లాడలేదని అన్నారు. సోమవారం రాత్రి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి ఘటన జిల్లా చరిత్రలోనే ఒక చీకటి రోజు అన్నారు. నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను మాట్లాడిన తీరుపై జిల్లా ప్రజలు మండిపడుతున్నారని అన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి. నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి చెల్లెలు అవుతుందని. కేవలం ఎన్నికల్లో 50వేల మెజారిటీతో ఓడించిందని కోవూరులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జెండా పట్టుకునే వారే కరువవుతున్నారని ఫ్రెస్టేషన్లో దిగజారిపోయి మాట్లాడారని మండిపడ్డారు. నియోజకవర్గంలో వేమిరెడ్డి దంపతుల మీద గౌరవంతో నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టిడిపిలో కొవ్వూరు వైసీపీ నాయకులు చేరడం ఆయన తట్టుకోలేకున్నారని ఆ ఫ్రెస్టేషన్లోనే ఇలాంటి దిగజారుడు మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు ఆయన మాట్లాడిన కాకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత రాష్ట్రంలో ఏదో ఒక అలజడి అశాంతి సృష్టించాలని కుట్రలో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేసి ఉంటారు. ఆర్థికంగా వెనకబడిన మన రాష్ట్రాన్ని నారా చంద్రబాబు నాయుడు గాడిన పెడుతుండేది ఓర్వలేకే వైయస్సార్ పార్టీ నియోజకవర్గ నాయకులతో రాష్ట్రంలో ఏదో ఒక అలజడి విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వైఎస్ కాంగ్రెస్ పార్టీ ధోరణి కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ తిట్ల సంస్కృతి ఈనాటిది కాదని ఇది ఎప్పటినుంచో వైఎస్ఆర్సిపి లో ఉన్న అందరూ రెచ్చగొట్టి మాటలు మాట్లాడటం కొత్తేమీ కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో విరబోయికి పోయి నోటికి అడ్డు అదుపు లేకుండా మాట్లాడిన వైసీపీ నాయకులు ఇంకా ఆ వ్యవహార శైలి మార్చుకోవడం లేదని అన్నారు. వేమిరెడ్డి దంపతులకు రాజకీయాలకు రాకముందే వేలాదిమంది అభిమానులు ఉన్నారని వారు చేసిన సేవా కార్యక్రమాలు వెలకట్టలేనివని అన్నారు. నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై చేసిన దాడికి తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. చరిత్రలో ఎన్నడూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులు దౌర్జన్యాలకు రౌడీయిజాన్ని ప్రోత్సహించాలని అన్నారు. అలాంటి దౌర్జన్యాలు చేస్తే చంద్రబాబు నాయుడు సహించేది ఉండదని తెలిపారు. కార్యకర్తలు అయితే చేయొచ్చు గాని వేమిరెడ్డి అభిమానులను ఎవరు కట్టడి చేయలేరని ఆయన తెలిపారు. జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో వారికి ఉన్న అభిమానులు కడుపు మండి కడుపు రగిలి వేమిరెడ్డి వల్ల లబ్ధి పొందిన ఎంతోమంది అభిమానులు కడుపు రగిలి చేసి ఉండొచ్చు అవన్నీ కూడా పోలీసు విచారణలో తెలుస్తాయని అన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై దాడి జరిగిన వెంటనే వేమిరెడ్డి దంపతులు పోలీస్ అధికారులతో మాట్లాడి ఈ దాడికి మాకు ఎలాంటి సంబంధం లేదని ఈ దాడి వెనుక ఉన్న వారిపై వెంటనే చర్యలు తీసుకోమని చెప్పారని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బడా బడా నాయకులు రకరకాలుగా మాట్లాడుతూ ఇది మంచి సంస్కృతి కాదు అని హితోపలుకుతున్నారు దాన్ని మేము ఏకీభవిస్తున్నామని ఈ దాడికి తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. దాడి ఘటనపై మాట్లాడుతున్న జిల్లా వైసీపీ నాయకులకు రాష్ట్ర నాయకులకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెప్పేది ఒకటేనని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి గురించి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాట్లాడిన మాటలు మీ కుటుంబంలోని మహిళలకు ఆ వీడియోను ఒకసారి చూపించాలని మీ కుటుంబంలో మహిళలు ఏ ఒక్కరైనా నల్లపురెడ్డి మాట్లాడిన మాటలను సమర్థిస్తారేమో చెప్పమన్నారు. ఇకనైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మ పరిశీలన చేసుకుని వేమిరెడ్డి దంపతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన హితవు పలికారు.

## మానవత్వం చాటుకున్న ఆత్మకూరు సి.ఐ గంగాదర్



**సంగం జులై 8 ప్రభాతవార్త** సంగం మండలం తరుణవాయి సమీపంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది.ఆ సమయంలో అటుగా వెళుతున్న ఆత్మకూరు సిఐ గంగాదర్ 108 వాహనానికి ఫోన్ చేసి ఆ వ్యక్తిని కాపాడారు. బైకుపైన వేగంగా వెళుతు రోడ్డుపక్కనే ఉన్న మైలు రాయిని అదుపు తప్పి వేగంగా డీకొట్టి పంట కాలువలో పడి పోయిన వ్యక్తిని సిఐ గంగాదర్ ఆత్మకూరు వైపు పోతు గమనించి అతనిని వైద్యశాలకు తరలించారు.

## నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవాలి

### - యావత్ మహిళా లోకాన్ని కించపరిచేలా ప్రసన్న వ్యాఖ్యలు
### - ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి జనసేనమద్దతు
### -రాష్ట్ర టిడ్కోచైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ వెల్లడి



**నెల్లూరు,జులై8 ప్రభాతవార్త- విద్య** సభ్య సమాజం తలదించుకునే విధంగా ఓ మహిళా ఎమ్మెల్యేను ఉద్దేశించి వైకాపా నేత నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు క్షమించరానివని వెంటనే ఆయనకు కఠినంగా శిక్షించాలని జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి, రాష్ట్ర టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ డిమాండ్‌చేశారు. మంగళవారం నగరంలోని స్థానిక గోమతినగర్‌లోని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తమ గతం ఎంతో గోప్పదని, తమ తాతలు ,తండ్రులు రాజకీయాల్లో ఆరితేరి పోయారని బాకాలు ఊదుకునే ప్రసన్న మహిళా ఎమ్మెల్యే వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు యావత్ మహిళా లోకాన్ని కించపరిచేవిధంగాఉన్నాయని, ఆయా వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తమ పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి తమ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన వైకాపా నేతల్లో అనేక మందికి మతి భ్రమించిందని, రాష్ట్రంలో దౌర్జన్యాలకు, రౌడీ రాజకీయాలకు పాల్పడుతున్నారని, దీనిని తాము ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమన్నారు. వెంటనే పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు ఇటువంటి నీతి మాలిన రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. లేకుంటే వచ్చే ఎన్నికల్లో 11 సీట్లు కూడా రావని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లిఖార్జునయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, మహిళా నాయకులు నందిని తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్నకుమార్‌రెడ్డి ఇల్లు ధ్వంసం చేయడం దారుణం

### - వైసిపి నాయకులు విమర్శ



**బుచ్చి జులై 8 ప్రభాతవార్త** రాజకీయంగా విమర్శలు ఉంటే విమర్శలు చేసుకోవాలి తప్ప ఇండ్లలోకి వచ్చి ధ్వసం చేయడం దారుణమైన చర్య అని వైసిపి నాయకులు షేక్.షాహుల్, రూరల్ అద్యక్షులు చెర్లోసతీష్‌రెడ్డి, కోడూరు మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. వైసిపి రాష్ట్ర అధికారప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంట్లోకి చొరవ బడి వాహనాలు ద్వసం చేసి, కారును ఇంట్లో ఉన్న వస్తువులన్ని పగల గొట్టడం రాష్ట్రంలో దాదాపు ఇంత వరకు ఎక్కడ లేదని వారు విమర్శించారు. ఫ్యాక్షన్ రాజకీయాలకన్నా దారుణంగా ఉన్నాయని అన్నారు. మాజి ఎమ్మెల్యేకే ఈ ప్రభుత్వం హయాంలో రక్షణ లేకపోతే సాదరణ ప్రజలకు ఏమి రక్షణ కల్పిస్తారని వారు విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపైన దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఇప్పగుంట విజయ్‌బాస్కర్‌రెడ్డి , కోడూరు మధుసూదన్‌రెడ్డి, కౌన్సిలర్లు యానాదిరెడ్డి, షేక్ షకిలా బేగం,కంఠా అనంతమ్మ, బిట్రగుంట ప్రమీలమ్మ, మోర్ల జయంతి,మోర్ల భరత్ ,,మాల్యాద్రి యాదవ్, బట్టా విల్సన్, టి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు : ఎమ్మెల్యే



**వెంకటాచలం,జులై 8,ప్రభాతవార్త:** టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేయటం జరిగిందని సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు.మండల పరిధిలోనే కనుపూరు గ్రామంలో నిర్వహించిన సుపరి పాలన కార్యక్రమంలో తనయుడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కోడలు(శృతి రెడ్డి)తో కలిసి పాల్గొన్నారు.ప్రతి ఇంటికి తిరిగి ఏడాది సందర్భంగా టిడిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల కార్యక్రమాల గురించి కరపత్రాలు పంపిణి చేసి ప్రజలకు వివరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల హామీల్లో భాగంగా చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాలను పూర్తి చేయడం జరిగిందన్నారు.పెన్షన్,తల్లికి వందనం,ఉచిత గ్యాస్ అన్నదాత సుఖీభవ,మహిళలకు ఉచిట ఆర్టీసీ ప్రయాణం వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు.అన్నదాత సుఖీభవలో సమస్యలు ఉన్నట్టు సోమిరెడ్డి దృష్టికి తెలపగా అగ్రికల్చరల్ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్ దృష్టికి తీసుకవెల్లి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామాలలో డ్రైనేజు వ్యవస్థ దారణంగా ఉందని సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.గ్రామాల్లో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణా రెడ్డి టిడిపి మండల అధ్యక్షుడు,కార్యదర్శి రమేష్ నాయుడు,ధనుంజేయ్ నాయుడు,పొల్లూరు వంశీ,సతీష్,మండలంలోని టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గన్నారు

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై ప్రసన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఎమ్మెల్యే



**కావలిరూరల్,జులై8,ప్రభాతవార్త:** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై కోవూరు మాజి శాసన సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి మంగళవారం తీవ్రంగ ఖండించారు.ఈసందర్భంగ ఆయన మాట్లాడా రు.వైసిపి నేతలు విష సంస్కృతిని నెల్లూరుకు పరిచయం చేయడం బాదాకరమాన్నారు.నల్లపరెడ్డి కుటుంబానికి ప్రసన్నకుమార్‌రెడ్డి కళంకం తెచ్చారన్నారు.అసభ్య పదజాలాలతో కోవూరు శాసనసభ్యురాలు ప్రశాంతిరెడ్డిపై ప్రసన్నకుమార్‌రెడ్డి వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు.ప్రజా ప్రతినిదులుగ ఇలాంటి భాష ఎవరైన వాడతారా అన్నారు.వైసిపి అదినేత జగన్‌మోహన్‌రెడ్డి లక్షణాలను నియోజకవర్గాలలో నేతలు అలవ రచుకున్నారని అన్నారు.దేవతలగా పూజించాల్సిన మహిళలపై అనుచిత వ్యాఖ్యలుచేయడం నీచాతిని చమన్నారు.తల్లినిచెల్లిని జగన్‌మోహన్‌రెడ్డి గాలికొదిలేశారన్నాడు.సమాజానికి మంచిచేస్తు సేవా కార్యాక్ర మాలతో ముందుకెళుతున్న వేమిరెడ్డి కుటుంభంపై ఇలాంటి మాటలు మాట్లాడడం నీచాతినీచ ˜మన్నారు.టిడిపి శ్రేణులనుకుంటే ఏమౌతుందో ఊహించుకోండన్నారు.వైసిపి నేతలను ప్రజలు చీదరించు కుంటున్నారన్నారు.రాజకీయాలలో విమర్శలు,ప్రతి విమర్శలు సహజమని వ్యక్తిగత విషయాలలోకి వెళ్ళి అసభ్య పదజాలం వాడడం వైసిపి నేతలకే చెల్లుతుందన్నారు.గతంలో మాముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి మాట్లాడారని ఇపుడు శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తున్నాం ˜న్నారు.ప్రసన్నకుమార్‌రెడ్డి వళ్ళు దగ్గరపెట్టుకొని మాట్లాడాలన్నారు.కూటమి శ్రేణులంత వేమిరెడ్డి దంపతుల వెనకే వుంటారన్నారు.

## మంచినీటి బావి పరిశుభ్రతకు చర్యలు

**సైదాపురం, జులై 8, ప్రభాతవార్త** 'అపరిశుభ్రత చెంత.. మంచి నీటి బావి' అనే శీర్షికన ప్రభాతవార్తలో ప్రచురితమైన కథనానికి మండల స్థాయి అధికారులు స్పందించి తోకలపూడి గ్రామ ప్రజలకు మం చినీటి దాహార్తిని తీర్చే బావికి పరిశుభ్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా బావిలో ఉన్న వ్యర్థాలను తొలగించి బ్లీచింగ్ క్లోరినేషన్ చర్యలు చేపట్టారు. ఎంపీడీఓ సీహెచ్ రవీంద్రబాబు మాట్లాడుతూ మండలంలో తాగు నీటి సమ స్యలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.



